## రాయదుర్గం మండలాన్ని కరువు మండలంగా ప్రకటింప చేయండి



### సీఎం చంద్రబాబుకు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి

**రాయదుర్గం అక్టోబర్ 12 మనంన్యూస్:** మండలంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో మండలాన్ని కరువు మండలాల జాబితాలో చేర్చాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు కోరారు. ఈ మేరకు రాష్ట్ర సచివాలయంలోసోమ వారం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడుకి వినతి పత్రం సమర్పిం చారు. రాయదుర్గం ప్రాం తంలో కొంతకాలంగా కరువు పరిస్థి తులు కొనసాగుతున్నా యని, ఈ ఏడాది

మిగతా 2లో


# మనం





## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

మంగళవారం - 13 - అక్టోబర్ - 2026 : పేజీలు 12


## జీవనోపాధి ఆర్థిక భద్రత భరోసా



- బుక్కరాయసముద్రం చెరువులో 1,47,000 చేప పిల్లల విడుదల..
- మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు
- ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

**బుక్కరాయసముద్రం , అక్టోబర్ 12 మనంన్యూస్ :** అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రం చెరువులో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన కేంద్ర పథకం కింద రెండో విడతగా 1,47,000 చేప పిల్లలను విడుదల చేసే కార్యక్రమంలో అనంతపురం ఎంపీఅంబికాలక్ష్మీనారా యణ,

మిగతా 2లో



# అర్జీపై నిర్లక్ష్యం..!

- ✦ ఒకే కాపీతో మూడు నివేదికలు..!
- ✦ ఎండార్స్‌మెంట్, ఎంక్వైరీ ఫొటో, విచారణ నివేదికలో సేమ్ కాపీ అప్‌లోడ్
- ✦ ఒక్క వాక్యంతో ఫిర్యాదుకు ముగింపు పలికారన్న ఆరోపణలు
- ✦ పన్ను వివరాలు వెల్లడించని పంచాయతీ కార్యదర్శి?
- ✦ పన్ను మదింపు నుంచి వసూళ్ల వరకు సమగ్ర విచారణ జరపాలని అర్జీదారుడు హరి డిమాండ్
- ✦ అనంతపురం రూరల్ పంచాయతీ పరిధిలోని కదిరి రోడ్డు సర్వే నంబర్ 137 భవనాలపై మరోసారి సందేహాలు





Panchayat Secretary
Grama Panchayath
Anantapuramu (Rural)

**అనంతపురం అక్టోబరు 12 మనంన్యూస్ :** ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం అధికారులకు అర్జీలు సమర్పిస్తే, వాటిపై సమగ్ర విచారణ జరిపి వాస్తవా లను వెల్లడించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంటుంది. అయితే అనంతపురం రూరల్ పంచాయతీ పరిధిలోని కదిరి రోడ్డు సర్వే నంబర్ 137లోని భవనాలకు సంబంధించిన పన్ను మదింపు వ్యవహారంలో సమర్పించిన ఫిర్యాదుపై తీసుకున్న చర్యలు ఇప్పుడు పలు ప్రశ్నలకు తావిస్తున్నాయని అర్జీదారుడు హరి ఆరోపిస్తున్నారు. ఫిర్యాదు నంబర్ ¬ూ202609081596కు సంబంధించిన వివరాల ప్రకారం, ఎండార్స్‌మెంట్, ఎంక్వైరీ ఫొటో, విచారణ నివేదిక వంటి వేర్వేరు విభాగాల్లో ఒకే కాపీని అప్‌లోడ్ చేసి ఫిర్యాదును ముగించినట్లు హరి పేర్కొంటున్నారు. భవనాలకు కొలతల మేరకే పన్ను విధించారని ఒక్క వాక్యంతో సమాధానం ఇచ్చి ఫిర్యాదును క్లోజ్ చేశారని ఆయన అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.పన్ను మదింపుపై స్పష్టత ఏదీ?...సర్వే నంబర్ 137లోని భవనాలకు సంబంధించి పన్ను ఎలా మదింపు చేశారు? భవనాల కొలతలను ఎవరు పరిశీలించారు? పన్ను విధింపునకు అనుసరించిన నిబంధనలు ఏమిటి? భవనాల నిర్మాణాలకు సంబంధించిన బిల్డింగ్ అనుమతులు,

మిగతా 2లో

# పీఠం కోసం పరుగులు




- ➲ జడ్పిటిసి ఎంపీపీ స్థానాలు జనరల్
- ➲ స్థానిక ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు అధికారికంగా రావాల్సి ఉంది అన్నది ప్రచారం సాగుతుంది
- ➲ అధికమైన ఆశావాహులు నియోజకవర్గ నాయకుల వద్దకు పరుగులు

**ఆత్మకూరు అక్టోబర్ 12 మనం న్యూస్ :** స్థానిక ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికలకు రిజర్వేషన్లు ఖరారు అయినట్లు విశ్వసనీయ సమాచారం దీంతో మండలంలోని గ్రామాల లో రాజకీయం వేడెక్కింది రిజర్వేషన్ సమాచారం జోరందుకోవడంతో ఆశావాహులు అధికమవుతు వైసిపి టిడిపి పార్టీ నియోజకవర్గ నాయకుల వద్దకు పరుగులు పెడుతున్నారు రిజర్వేషన్లు క్రింది విధంగా అయినట్లు ప్రచారం అయ్యింది ఆత్మకూరు మండలం జడ్పిటిసి స్థానం ( జనరల్) మండల ఎంపీపీ స్థానం ( జనరల్)గాకేటాయించి నట్లు మండలంలో చర్చలు జరుగుతున్నాయి అలాగే ఆత్మకూరు రెండు ఎంపీటీసీ స్థానాలు ఉండగా ఒకటి( బిసి) రెండు (జనరల్) పి యాలేరు ( ఎస్సీ ) సింగంపల్లి(ఎస్టి) తలపూరు ( జనరల్) బి యాలేరు ( బీసీ ) సనప( జనరల్)వేపచెర్ల (జనరల్) తోపుదుర్తి (జనరల్)ముట్టాల(జనరల్) గొరుదిండ్ల (ఎస్సీ ) లు

మిగతా 2లో

# ధర్మవరంలో వైభవంగా దసరా ఉత్సవాలు









వివిధ ఆలయాల్లో ప్రత్యేక అలంకరణల్లో దర్శనమిచ్చిన అమ్మవార్లు...భక్తిశ్రద్ధలతో పూజలు

**ధర్మవరం అక్టోబర్ 12 మనంన్యూస్ :** పట్టణంలో దసరా ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు సోమవారం పట్టణంలోని పలు ఆలయాల్లో అమ్మవార్లను వివిధ రూపాల్లో అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేక అలంకరణల్లో కొలువుదీరిన అమ్మవార్లను దర్శించుకునేందుకు భక్తులు ఆలయాలకు తరలివచ్చారు. పట్టణంలోని అంబా భవాని దేవాలయంలో అమ్మవారు అన్నపూర్ణేశ్వరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే సాయిబాబా ఆలయంలో అమ్మవారు గాయత్రీ దేవి అలంకరణలో కొలువుదీరారు. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మ వారి ఆశీస్సులు పొం దారు. శ్రీనివాస నగర్‌లోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో రెండో రోజు స్వామివారు కూర్మావతార అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారి ప్రత్యేక అలంకరణను చూసి భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపో యారు. అదే విధంగా పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో

మిగతా 2లో

## జీవనోపాధి ఆర్థిక భద్రత భరోసా

సింగనమల శాసనసభ్యురాలు బండారు శ్రావణిశ్రీ, అసిస్టెంట్ కలెక్టర్ సుయశ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి, వారి జీవనోపాధికి భరోసా కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. మత్స్య సంపద యోజన ద్వారా చేపల పెంపకాన్ని ప్రోత్సహిస్తూ, అర్హులైన మత్స్యకారులకు సబ్సిడీపై సహాయం అందిస్తోం దన్నారు. ఆదరణ-3 పథకం ద్వారా వలలు, పడవలు వంటి అవసరమైన పనిముట్లను అందిస్తూ మత్స్యకారుల జీవన ప్రమాణాలను మెరుగుపరి చేందుకు కృషి చేస్తోందన్నారు. అలాగే, వేట నిషేధ సమయంలో మత్స్యకారు లకు 20 వేలు ఆర్థిక సహాయం అందించడం, సముద్ర మత్స్యకారులకు డీజిల్, పెట్రోల్ రాయితీలు కల్పించడం వంటి చర్యలతో వారి కుటుంబాలకు అండగా నిలుస్తోందన్నారు. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో గ్రామీణాభివృద్ధికి, మత్స్యకారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తోంది. మత్స్యకారుల అభ్యున్నతికి అవసరమైన ప్రభుత్వ సహాయ సహకారాలు నిరంతరం అందేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బెస్త సంఘం ప్రతినిధులు, మత్స్యకారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్జీపై నిర్లక్ష్యం..!

ఆమోదాల వివరాలు ఏమిటి? విధించిన పన్నుకు, వసూలు చేసిన మొత్తాలకు మధ్య వ్యత్యాసాలేమైనా ఉన్నాయా? అనే ప్రశ్నలకు స్పష్టమైన ఆధారాలతో సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఉందని అర్జీదారుడు కోరుతున్నారు.
పారదర్శకతపై ప్రశ్నలు!...పన్ను మదింపు, భవన నిర్మాణ అనుమతులు, పన్ను వసూళ్లకు సంబంధించిన వివరాలను అడిగినా స్పష్టత లభించడం లేదని హరి ఆరోపిస్తున్నారు. ప్రజలకు సంబంధించిన పన్నుల వ్యవహారంలో పారదర్శకత పాటించాల్సిన అవసరం ఉందని, సంబంధిత రికార్డులను పరిశీలించి వాస్తవాలను వెల్లడించాలని కోరుతున్నారు.
కలెక్టర్ జోక్యం చేసుకోవాలని డిమాండ్...ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని, అనంతపురం రూరల్ పంచాయతీ పరిధిలోని కదిరి రోడ్డు సర్వే నంబర్ 137లోని భవనాల పన్ను మదింపు, బిల్డింగ్ అనుమతులు, ఆమోదాలు, పన్ను వసూళ్లపై సమగ్ర విచారణ జరిపించాలని అర్జీదారుడు హరి డిమాండ్ చేస్తున్నారు. ఫిర్యాదును ఏ ప్రాతిపదికన ముగించారు? విచారణకు సంబంధించిన ఆధారాలు ఏమిటి? అనే అంశాలను పరిశీలించి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఫిర్యాదు పరి ష్కారంలో పారదర్శకత, పన్ను మదింపులో నిబంధనల పాటింపు, ప్రజలకు వివరాల వెల్లడిపై అధికారులు స్పష్టత ఇస్తారా? అన్నది వేచి చూడాలి.

## పీఠం కోసం పరుగులు

ఖరారు అయినట్లు వైసిపి టిడిపి నాయకులు చెప్తున్నారు ప్రధానమైన స్థానాలు ఎంపీపీ జడ్పిటిసి జనరల్ అయ్యాయని నాయకుల్లో చర్చలు మిన్నంటాయి దీంతో మండలంలో రెండు రాజకీయ పార్టీలు వైసిపి టిడిపిలో కమ్మ రెడ్డి సామాజిక వర్గాలలోని నాయకులు అధికంగా ఆసక్తి చూపుతున్నారు టిడిపిలో పాపం పల్లి తలుప్పలీరు గ్రామానికి చెందిన రెడ్డి సామాజిక వర్గం వారు ఆశిస్తున్నట్లు తెలుస్తోంది జడ్పిటిసి స్థానానికే బి యాలేరు ఆత్మకూరు గ్రామాలకు చెందిన బీసీ సామాజిక వర్గం వారు పి సిద్దిరాంపురం గ్రామానికి చెందిన కమ్మ సామాజిక వర్గానికి చెందిన వారు రేసులో ఉన్నారు వీరే నియోజకవర్గ అధిష్టానం కూడా తెలియజేసినట్లు సమాచారం వైసీపీ విషయానికొస్తే ఎంపీపీ జెడ్పిటిసి స్థానానికి పాపం పల్లి వడ్డిపల్లి గ్రామాలకు చెందిన రెడ్డి సామాజిక వర్గం వారు పి సిద్ధరాంపురం గ్రామానికి చెందిన బీసీ సామాజిక వర్గానికి చెందినవారు ఆశిస్తున్నట్లు ప్రచారం సాగుతుంది ఎంపిటిసిల అభ్యర్థుల నియామకం కు నియోజకవర్గ వైసిపి టిడిపి అధిష్టానాలు కసరత్తు మొదలుపెట్టారు ఆశావాహులో అధిష్టానం వద్దకు పరుగులు పెడుతూ సీటు కావాలని ప్రదక్షిణలు చేస్తున్నారు గత ఎన్నికలలో జడ్పిటిసి ఎంపిపి స్థానాలు జనరల్ అయినా బీసీలకే పట్టం కట్టారు ఈసారి అధికారంలో ఉన్న టిడిపి ఓసీలకు పట్టం కడతారా బీసీలకు పట్టం కడతారా అన్న మాటలు రాజకీయ వర్గాల్లో మండల కార్యకర్తలు ఆలోచనలలో పడ్డారు ఇరు పార్టీలో ఎవరికి టిక్కెట్ ఇస్తారో అని మండల రాజకీయ వర్గాలు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు

### ధర్మవరంలో వైభవంగా దసరా ఉత్సవాలు

రెండో రోజు అమ్మవారు అన్నపూర్ణేశ్వరి దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. ఉత్సవమూర్తిని విశేషంగా అలంకరించి పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.దసరా ఉత్సవాల సందర్భంగా పట్టణంలోని ఆలయాలు భక్తులతో సందడిగా మారాయి. వివిధ రూపాల్లో అమ్మవార్లు దర్శనమిస్తుండటంతో భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఆలయాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## రాయదుర్గం మండలాన్ని కరువు మండలంగా ప్రకటింప చేయండి

సూపర్ ఎల్‌నినో ప్రభావంతో పరిస్థితి మరింత తీవ్రంగా మారిందని పేర్కొన్నారు. వర్షాభావంతో పంటల సాగు విస్తీర్ణం తగ్గడంతో పాటు దిగుబడులు కూడా గణనీయంగా పడిపోయాయని తెలిపారు. రాయదుర్గం మండలంలో సాధారణ వర్షపాతం 242 మిల్లీమీటర్లు కాగా, ఈ ఏడాది ఇప్పటివరకు కేవలం 117.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదై 51.4 శాతం లోటుతో ఉందని తెలిపారు. దీంతో మండలాన్ని ఇప్పటికే 'లోటు వర్షపాతం' ప్రాంతంగా వర్గీకరించినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా మండలంలో సాధారణ ఖరీఫ్ సాగు విస్తీర్ణం 18,741 హెక్టార్లు కాగా, ప్రస్తుతం కేవలం 14,767 హెక్టార్లలోనే పంటలు సాగయ్యాయని తెలిపారు. జిల్లా ఆర్థిక, గణాంక శాఖ నివేదిక ప్రకారం జూన్ 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు సాధారణంగా 311.3 మి.మీ. వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, కేవలం 144.4 మి.మీ. మాత్రమే నమోదైందని, దీంతో 53 శాతం తీవ్ర వర్షాభావం నెలకొన్నట్లు వివరించారు. అలాగే ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 20 వరకు 21 రోజుల పాటు సంపూర్ణ వర్షాభావ పరిస్థితులు కొనసాగాయని తెలిపారు. క్షేత్రస్థాయిలో నిర్వహించిన పంట పరిశీలనల్లో ముఖ్యంగా కంది, వేరుశనగ, ఆముదం పంటల దిగుబడులు తీవ్రంగా తగ్గినట్లు గుర్తించినట్లు పేర్కొన్నారు. సాధారణంగా రావాల్సిన దిగుబడిలో కేవలం 40 నుంచి 51 శాతం మాత్రమే లభించే పరిస్థితి ఉందని, ఇది ప్రభుత్వం నిర్దేశించిన 33 శాతం పంట నష్టం పరిమితిని మించిందని కాలవ తెలిపారు. పంటల ప్రస్తుత పరిస్థితిని బట్టి నష్టం మరింత పెరిగే అవకాశం ఉందని వివరించారు. ఈ వర్షపాతం లోటు, సాగు విస్తీర్ణం తగ్గుదల, పంటల దిగుబడులపై ప్రభావం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని రాయదుర్గం మండలాన్ని కరువు మండలాల జాబితాలో చేర్చి రైతులకు అవసరమైన సహాయాన్ని అందించాలని ముఖ్య మంత్రిని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు కోరారు.ముస్లిం కమ్యూనిటీ హాల్‌కు రూ.4 కోట్లు మంజూరు చేయండి...రాయదుర్గం పట్టణంలో ముస్లిం మైనారిటీ వర్గాల కోసం సద్భావన భవన్ (కమ్యూనిటీ హాల్) నిర్మాణానికి రూ.4 కోట్లు మంజూరు చేయాలని మరో వినతితో ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విన్నవించారు. రాయదుర్గం పట్టణంలోని సర్వే నంబర్ 339లో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం గతంలో తాను మంత్రిగా ఉన్న సమయంలో శంకుస్థాపన చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం ప్రభుత్వం మారడంతో ప్రతిపాదిత పనులు నిలిచిపోయాయని పేర్కొన్నారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తయితే ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు వివా హాలు, ఇతర సామాజిక కార్యక్రమాలను తక్కువ ఖర్చుతో నిర్వహించుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. సద్భావన భవన్‌తో పాటు ప్రహరీ గోడ నిర్మాణానికి సుమారు రూ.4 కోట్లు వ్యయం అవుతుందని, సాంకేతిక అంచనాలు, సంబంధిత అధికారుల ఆమోదానికి లోబడి ఈ మొత్తాన్ని మం జూరు చేయించాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు.రాయదుర్గం నియోజకవర్గానికి అదనంగా 1,500 పక్కా గృహాలు మంజూరు చేయండి...రాయదుర్గం నియోజకవర్గంలోని నిరుపేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేసేందుకు సాధారణంగా కేటాయించే గృహాలకు అదనంగా మరో 1,500 పక్కా గృహాలను మంజూరు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు.రాయదుర్గం నియోజకవర్గంలో అనేక నిరుపేద కుటుంబాలు సొంత ఇళ్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, కొన్ని ఉమ్మడి కుటుంబాల్లో ఎనిమిది నుంచి పది మంది వరకు ఒకే ఇంటిలో నివసిస్తున్నారని తెలిపారు. గతంలో గ్రామీణ గృహ నిర్మాణ శాఖ మంత్రిగా పనిచేసిన సమయంలో పలువురు పేదలకు పక్కా గృహాలు మంజూరు చేసి వారి సొంతింటి కలను సాకారం చేసేందుకు కృషి చేశామని పేర్కొన్నారు.ఇటీవల కూడా గృహాల కోసం సుమారు 9,742 దరఖాస్తులు అందడం నియోజకవర్గంలో ఇళ్ల అవసరం ఎంత తీవ్రంగా ఉందో తెలియజేస్తోందన్నారు. ఈ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని అదనంగా 1,500 పక్కా గృహాలు మంజూరు చేసి నిరుపేద కుటుంబాలను ఆదుకోవాలని ముఖ్యమంత్రిని కోరారు.

## ఇందిరమ్మ, జగనన్న కాలనీలలో మౌలిక వసతులు కల్పించండి: బీఎస్పీ డిమాండ్

– బత్తలపల్లిలో ఎమ్మార్వోకు బిఎస్పీ వినతిపత్రం సమర్పణ



**బత్తలపల్లి అక్టోబర్ 12 మనంన్యూస్:** మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో కొత్తగా రేషన్ షాపు, అలాగే జగనన్న కాలనీలో రేషన్ షాపు, అంగన్‌వాడీ కేంద్రం, అంతర్గత సీసీ రోడ్లతో పాటు కనీస మౌలిక వసతులను కల్పించాలని బహుజన సమాజ్ పార్టీ డిమాండ్ చేసింది. సోమవారం స్థానిక మండల తహసీల్దార్ కె. ఈశ్వర్ ప్రసాద్ కు నాయకులు వినతిపత్రం సమర్పించారు. అనంతరం బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు సాకే వినయ్ కుమార్ మాట్లాడుతూ, 20ఏళ్ల క్రితం ఏర్పడిన ఇందిరమ్మ కాలనీలో రేషన్ షాపు లేక, 2021లో ఏర్పడిన జగనన్న కాలనీలో రేషన్ షాపు, అంగన్‌వాడీ కేంద్రం, సరైన రోడ్లు లేక ఇక్కడి పేద, బహుజన ప్రజలు తీవ్ర ఇబ్బ ందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పాలించిన ప్రభుత్వం కాలనీలు నిర్మించామని గొప్పలు చెప్పుకోవడమే తప్ప కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలో పూర్తిగా విఫలమైందని, ప్రస్తుత ప్రభుత్వం కూడా అధికారంలోకి వచ్చి పేద ప్రజల కష్టాలను పట్టిం చుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని తీవ్ర స్థాయిలో విమర్శించారు. నిత్యావసర సరుకుల కోసం, పిల్లల ప్రాథమిక విద్య మరియు పోషకా హారం కోసం గర్భిణులు, బాలింతలు, వృద్ధులు కిలోమీటర్ల కొద్దీ నడిచి వెళ్లాల్సి వస్తోందని, రోడ్లు లేకపోవడంతో వర్షాకాలంలో కాలనీవాసుల అవస్థలు వర్ణనాతీతంగా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. జాతీయ ఆహార భద్రత చట్టం అమలు చేయాలన్నారు. సరుకుల పంపిణీ చేసి ప్రజల దూరభారం తగ్గించడానికి రెండు కాలనీల లో నూతన రేషన్ డిపోలు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే ఐసీడీఎస్ మార్గదర్శకాలు మరియు జీవో నంబర్ 13 ప్రకారం జగనన్న కాలనీకి వెంటనే అంగన్‌వాడీ కేంద్రాన్ని మంజూరు చేయాలని స్పష్టం చేశారు. దాంతో పాటు రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 కల్పిస్తున్న జీవించే హక్కు ప్రకారం కాలనీలలో సీసీ రోడ్లు, డ్రైనేజీ మరియు వీధి దీపాల సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.అధికారులు వెంటనే స్పందించి ఈ సమస్యలను పరిష్కరించ చకపోతే బహుజన సమాజ్ పార్టీ తరఫున కాలనీ వాసులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతా మని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బహుజన నాయకులు సాకే కుళ్లాయప్ప, నియోజకవర్గ అధ్యక్షులు నారాయణస్వామి, బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు అక్కిం నవీన్ కుమార్, ఆర్‌ఎస్పీ రాష్ట్ర నాయకులు మంజూరు నరేంద్ర మరియు పార్టీ కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఐదు కళ్ల సదాశివన్ ఆశయాలను కొనసాగిద్దాం

– సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నాగార్జున



**రాయదుర్గం, అక్టోబరు 12 మనం న్యూస్ :** స్వాతంత్ర్య సమరయోధుడు, దళిత ఉద్యమ నాయకుడు, ప్రజాసేవకుడు, కమ్యూనిస్టు నేత ఐదు కళ్ల సదాశివన్ ఆశయాలను నేటి యువత కొనసాగించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నాగార్జున పిలుపునిచ్చారు. సోమవారం సదాశివన్ 38వ వర్ధంతి సందర్భంగా స్థానిక సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన సేవలను స్మరించుకున్నారు.1912 డిసెంబరు 29న రాయదుర్గంలో చెన్నప్ప, సన్నమ్మ దంపతులకు జన్మించిన సదాశివన్ చిన్నతనం నుంచే ప్రజా ఉద్యమాల పట్ల ఆకర్షితులయ్యారు. కిరాణా దుకాణంలో గుమస్తాగా పనిచేస్తూనే జాతీయోద్యమంలో పాల్గొన్నారు. సమాజంలో నెలకొన్న అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడటమే కాకుండా, దళిత పిల్లల విద్యాభివృద్ధి కోసం తన సహచరులతో కలిసి వసతి గృహాన్ని ఏర్పాటు చేశారు. రైతులు, వ్యవసాయ కార్మికులు, పేదలు, అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన నిరంతరం పోరాడారు. భూమిలేని నిరుపేదలకు ప్రభుత్వ భూములు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ భూపోరాటాలకు నాయకత్వం వహించారు. రామగిరి మండలం గాదిగకుంట ప్రాంతంలో భూపోరాటానికి శ్రీకారం చుట్టడంతోపాటు, కళ్యాణదుర్గం ప్రాంతంలో ప్రభుత్వ బంజరు భూముల పంపిణీ కోసం సాగిన ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించారు. వ్యవ సాయ కార్మికుల కూలి రేట్ల పెంపు కోసం పలు గ్రామాల్లో పోరాటాలు నిర్వహి ంచారు.జిల్లా వ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీ శాఖల విస్తరణకు, కార్యకర్తల నిర్మాణానికి విశేష కృషి చేశారు. రాజకీయ శిక్షణ తరగతులు, అధ్యయన వేదికలద్వారా యువతలోసామాజిక, రాజకీయ చైతన్యాన్ని పెంపొం దించారు. నిరాడంబర జీవనం, నిష్పక్షపాత వైఖరి, క్రమశిక్షణ, పేదల పట్ల అంకితభావం ఆయనకు ప్రత్యేక గుర్తింపు తెచ్చాయి.పేద ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా జీవితాంతం పోరాడిన సదాశివన్ 1988 అక్టోబరు 12న గుండెపోటుతో కన్ను మూశారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే నిజమైన నివాళి అని నాగార్జున పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి రవి, రైతు సంఘం నాయకులు సంజప్ప, అజయ్, మంజు, దళిత హక్కుల పోరాట సమితి ప్రధాన కార్యదర్శి గోపి, యువజన సమాఖ్య తాలూకా అధ్యక్షుడు కుమార్, ఏపీ రైతు సంఘం తాలూకా కార్యదర్శి తిప్పేస్వామి పాల్గొన్నారు

# వాల్మీకుల ఐక్యతే లక్ష్యం



**రాయదుర్గం అక్టోబర్ 12 మనంన్యూస్ :** పట్టణానికి చెందిన కావలి ఈశ్వరప్పను రాయ దుర్గం పట్టణ బోయ వాల్మీకి సమితి అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వాల్మీకి ప్రజలతో సన్నిహిత సంబంధాలు కలిగి, వారి సంక్షేమాన్ని ఆకాంక్షించే ఈశ్వరప్పకు అధ్యక్ష బాధ్యతలు అప్ప గించడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కావలి ఈశ్వరప్ప మాట్లాడుతూ తనపై నమ్మకంతో అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర వాల్మీకి సంఘం అధ్యక్షులకు, ప్రధాన కార్యదర్శులకు, రాష్ట్రంలోని వాల్మీకి పెద్దలకు, ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనకు లభించిన ఈ అవకాశాన్ని ఎంతో సంతోషంగా స్వీకరిస్తున్నానని పేర్కొన్నారు. వాల్మీకి సమాజ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తన సామాజానికి చెందిన వారికి ఎలాంటి సమస్య ఎదురైనా ప్రత్యక్షంగా, పరోక్షంగా తన సహాయ సహకారాలు అందిస్తూ అండగా నిలుస్తానన్నారు. వాల్మీకి పెద్దలు, ప్రజలందరినీ కలుపుకొని సమాజ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. వాల్మీకి సమాజం ముందున్న ప్రధాన లక్ష్యం ఎస్టీ హోదా సాధించడమేనని ఈశ్వరప్ప స్పష్టం చేశారు. ఈ లక్ష్య సాధన కోసం సమాజ పెద్దలు, ప్రజలందరినీ సమన్వయం చేసు కుంటూ తన శక్తిమేరకు పోరాటం కొనసాగిస్తానని పేర్కొన్నారు. వాల్మీకి సమాజానికి ఎస్టీ హోదా లభిస్తే భవిష్యత్ తరాలకు, ముఖ్యంగా విద్య,

- వాల్మీకి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా
- వాల్మీకులకు ఎస్టీ హోదా సాధించడమే ప్రధాన లక్ష్యం
- బోయ వాల్మీకి సమితి నూతన పట్టణ అధ్యక్షుడు కావలి ఈశ్వరప్ప

ఉపాధి అవకాశాల పరంగా ఎంతో ప్రయోజనం చేకూరుతుందని అభిప్రాయపడ్డారు. పిల్లలకు ఆస్తి పాస్తులతో పాటు నాణ్యమైన విద్యను అందించడం ఎంత ముఖ్యమో, సమాజ భవిష్యత్తు కోసం ఎస్టీ హోదా సాధన కూడా అంతే ప్రాధాన్యమైందని అన్నారు. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. తన నియామకానికి సహకరించిన వాల్మీకి పెద్దలకు, ప్రజలకు మరోసారి కృతజ్ఞతలు తెలియ జేస్తూ, సమాజ అభ్యున్నతికి అంకితభావంతో పనిచేస్తానని కావలి ఈశ్వరప్ప పేర్కొన్నారు.

## ఏపీఎస్ఆర్టీసీ శ్రీ సత్య సాయి జిల్లా రీజన్ లో 1/9 సర్క్యులర్‌ను అమలు చేయాలి

– రీజినల్ కమిటీ పిలుపుమేరకు మడకశిర డిపోలో ఎర్ర బ్యాడ్జిలు ధరించి నిరసన

**మడకశిర, అక్టోబర్ 12,మనంన్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా ఏపీఎస్ఆర్టీసీ రీజినల్ పరిధిలో 1/19 సర్క్యులను అమలు చేయనందుకు నిరసనగా మడకశిర ఆర్‌టి సి డిపోలో సోమవారం ఎన్ఎంయూఏ గ్యారేజ్ కమిటీ ఆధ్వర్యంలో ఆర్టీసీ ఉద్యోగస్తులు మొదటి విధులు నుండి ఎర్ర బ్యాడ్జిలు ధరించి నిరసన కార్యకమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎన్ఎంయుఏ మడకశిర డిపో అధ్యక్షుడు ముద్దప్ప మాట్లాడుతూ ఎన్ఎం యుఏ శ్రీ సత్య సాయి జిల్లా కమిటీ ఆదేశాల మేరకు సర్కులర్ 1/19ను జిల్లా వ్యాప్తంగా అమలు చేయాలని కోరుతూ సోమవారం మడకశిర ఆర్టీసీ డిపోలో డిపో గ్యారేజ్ సిబ్బంది ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమానికి ఎన్ఎంయుఏ యూనియన్ నాయకులు హాజరై మొదటి విధులు నుండి ఎర్ర బ్యాడ్జిలు ధరించి నిరసన కార్యక్ర మంలో పాల్గొనడం జరిగిందన్నారు. సర్కులర్ 1/19 ను వెంటనే అమలు చేయకపోతే మాత్రం



తమ నిరసన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో ఎన్ఎంయుఏ నాయకులు పురుషోత్తం ,బాషా తదితరులు, గ్యారేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## దేవాలయ అభివృద్ధికి హెచ్‌కే హనుమంతరెడ్డి భారీ విరాళం



– శ్రీ ఎనే రంగయ్య దేవస్థానానికి రూ. 1,10,000 ఆర్థిక సాయం

**డి. హీరేహాళ్, అక్టోబర్ 13 మనంన్యూస్:** సామాజికసేవలో తనదైన గుర్తింపు చాటుకుంటూ, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు అండగా నిలిచారు డి. హీరేహాళ్ మండల వైఎస్సార్‌సీపీ యువజన విభాగంఅధ్యక్షుడు హెచ్‌కే హనుమంతరెడ్డి. పూలకుర్తి గ్రామ పంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీలో ఉన్న శ్రీ ఎనే రంగయ్య దేవస్థానానికి పెనుటు నిర్మాణం కోసం తన సొంత ఖర్చులతో రూ. 1,10,000 (ఒక లక్షా పది వేల రూపాయలు) విరాళంగా అందజేశారు. దేవస్థాన అభివృద్ధికి ఆయన అందించిన ఆర్థిక సహాయం పట్ల గ్రామస్తులు, కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హెచ్‌కే హనుమంతరెడ్డి మాట్లాడుతూ.. రాబోయే పంచాయతీ ఎన్నికల్లో పూలకుర్తి గ్రామ సర్పంచ్‌గా పోటీ చేయనున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజలు తనకు సహకరించి, ఆశీర్వదించి సర్పంచ్‌గా గెలిపించాలని కోరారు. ప్రజలకుఅందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికి, సామాజిక సేవా కార్యక్రమాలకు తన వంతు కృషి చేస్తానని ఆకాంక్షించారు. దేవస్థాన నిర్మాణానికి ఉదారంగా విరాళం అందించడం ద్వారా హనుమ ంతరెడ్డి తన సేవాభావాన్ని చాటు కున్నారనిస్థాని కులు అభిప్రాయపడ్డారు. గ్రామంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలకుతోడ్పాటుఅందించడం పట్లపలు వురు అభినందనలుతెలిపారు. ఈ కార్యక్ర మంలో పూలకుర్తి గ్రామ ప్రజలు, ఎస్సీ కాలనీ వాసులు, వైఎస్సార్‌సీపీకార్యకర్తలు పరమేష్, ఎర్రిస్వామి, ఓబిలేష్,దుర్గేష్,సుధాకర్, రంగప్ప, తలారి రమేష్, భీమప్పతో పాటు వసుగుడ్డం గ్రామ వైఎస్సార్‌సీపీ కార్యకర్తలుబసప్ప,టికరాజు, భోజన్న పాల్గొన్నారు.

## సీజ్ చేసిన ఇనుప ఖనిజం అక్రమ తరలింపు

- రూ.20 లక్షల విలువైన ఖనిజం మాయం?
- విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌కు వినతి

**డి.హీరేహాళ్, అక్టోబర్ 12 మనంన్యూస్:** ఓబులాపురం మైనింగ్ కంపెనీలో సీబీఐ సీజ్ చేసిన ముడి ఇనుప ఖనిజం అక్రమంగా తరలిపో తోందని, ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఓబులాపురం గ్రామ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు డి.హీరేహాళ్ మండల తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. గ్రామ నాయకులు తెలిపిన వివరాల ప్రకారం.. గత రెండు రోజుల క్రితం సుమారు 10 లారీల ముడి ఇనుప ఖనిజాన్ని అక్రమంగా తరలించారని, దాని విలువ దాదాపు రూ.20 లక్షలు ఉంటుందని ఆరోపించారు. సీబీఐ కోర్టు సీజ్ చేసిన ఖనిజాన్ని కొందరు వ్యక్తులు పదేపదే తరలిస్తూ అక్రమంగా సొమ్ము చేసుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై గతంలో పలు మార్లు ఫిర్యాదులు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ, న్యాయస్థానాల పరిధిలో ఉన్న సీజ్ చేసిన ఖనిజం తరలింపుపై అధికారులు ప్రత్యేక దృష్టి సారిం చాలని కోరారు. అక్రమ తరలింపునకు పాల్పడిన వారిని గుర్తించి, వాస్తవాలను నిగ్గు తేల్చి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఓబులాపురం గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్



సత్యప్ప గారి వెంకటేశులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామ నాయ కులు మల్లికేతి తాయప్ప, బించే బసప్ప, బెళగల్ బసవరాజ్, బసప్ప తదితరులు పాల్గొన్నారు.

## పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో టీకాల పరిశీలన



**సోమందేపల్లి టౌన్ అక్టోబర్ 12 మనంన్యూస్ :** సోమందేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ని గుడిపల్లి, తుంగోడు ఆరోగ్య ఉప కేంద్రాలను జిల్లా టీకాల కార్యక్రమ పర్యవేక్షణ బృందం సోమవారం సందర్శించడం జరిగింది. ఈ బృందం ఎమ్మార్ ప్రత్యేక టీకాల కార్యక్రమాన్ని పరిశీలిం చారు. టీకాల పొటన్సీ ని, టీకాలను భద్ర పరిచిన విధానాన్ని, ఓపెన్ వైల్ పాలసీ ని, ఐస్ పాక్స్ ను పరిశీలించారు. వాటితోపాటు అన్ని రికార్డులను పరిశీలించడం జరిగింది. అలాగే 4కీ మెసేజెస్, కౌంటర్ ఫైల్, హుబ్కట్టర్ వంటివి ఉన్నాయా లేదా పరిశీలించడం జరిగింది. సిబ్బందికి టీకాలకు సంబంధించి తగిన సూచనలు ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో డిపిహెచ్ ఎన్ఓ వీరమ్మ, డిఐఓ కమ్యూనిటీ సెక్షన్ హెల్త్ ఆఫీసర్ వన్నూరప్ప, పీహెచ్ఎన్ పార్వతమ్మ, సూపర్వైజర్స్ గోపి, రవీంద్ర పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలకు టీడీపీ నేతల పరామర్శ

ఒక్కో కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం



**ధర్మవరం , అక్టోబరు 12, మనంన్యూస్ :** ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందిన గొట్లూరు గ్రామానికి చెందిన సాకే లక్ష్మన్న, మాలగుండ్లపల్లికి చెందిన దేవర రాజు కుటుంబాలను టీడీపీ నాయకులు సోమవారం పరామర్శించారు. ధర్మవరం టీడీపీ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు బాధిత కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఒక్కో కుటుంబానికి రూ.10 వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ క్లస్టర్ ఇన్‌ఛార్జి మహేష్ చౌదరి, సీనియర్ నాయకులు గొట్లూరు శ్రీనివాసులు, సింగిల్ విండో ఛైర్మన్ మేకల రామాంజనేయులు, మండల ప్రధాన కార్యదర్శి విజయసారధి, చెన్నకేశవులు, జనార్ధన్ రెడ్డి, బిల్వంపల్లి ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.



## అమరాపురంలో శ్రీ పార్వతి దేవి అలంకరణలో దర్శనమిచ్చిన శ్రీ వాసవి కన్యాకాపరమేశ్వరి



**అమరాపురం, అక్టోబర్ 12,మనంన్యూస్:** మండల కేంద్రమైన అమరాపురం పట్టణంలో వెలసిన ఆర్యవైశ్యుల ఆరాధ్యదైవమైన శ్రీ వాసవి కన్యాకాపరమేశ్వరి శ్రీ పార్వతి దేవి అలం కరణలో భక్తులకు దర్శనమిచ్చారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజైన సోమ వారం శ్రీ వాసవి కన్యాకాపరమేశ్వరి మాతకు ప్రత్యేక అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు దేవస్తానం ప్రధాన అర్చకులు హరీష్ బట్టర్ తెలిపారు. వివిధ భిషేకములు జరిపి మహా మంగళ హారతినిచ్చి భక్తులకు తీర్థ ప్రసాదం వితరణ చేసారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం నిర్వాహకులు, సోదర సోదరి మణులు, భక్తులు పాల్గొన్నారు.

# సమాచారాన్ని నిర్ణీత వ్యవధిలో అర్జీదారులకు అందించాలి

- డిఆర్ఓ ఏ.మలోల



అనంతపురం, కలెక్టరేట్ అక్టోబర్ 12 మనం న్యూస్ : సమాచార హక్కు చట్టం కింద సమాచారాన్ని నిర్ణీత వ్యవధిలో అర్జీదారులకు అందించాలని డిఆర్ఓ ఏ.మలోల సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో ఆర్టీఐ వారోత్సవాల్లో భాగంగా సమాచార హక్కు చట్టంకు సంబంధించి ఆయా శాఖల హెచ్ఓడిలకు, పిఐఓలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం కింద ఆయా శాఖల పిఐఓలు, ఏపిఐఓల వివరాలు ప్రదర్శించే నోటీస్ బోర్డులను ఆయా కార్యాలయాల్లో ఏర్పాటు చేయాలన్నారు. 41బి వివరాలు తప్పనిసరిగా అప్డేట్ చేసుకోవాలన్నారు. సమాచార హక్కు చట్టం కింద అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఆనంద్, రామ్మోహన్, కలెక్టరేట్ పిఐఓ అలెగ్జాండర్, సూపరింటెండెంట్లు వసంతలత, రియాజుద్దీన్, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మండల రైతులు ఈ కేవైసీ సచివాలయంలో నమోదు చేసుకోవచ్చు..

ఏవో శుభకర్



కూడేరు అక్టోబర్ 12 (మనంన్యూస్) : ఖరీఫ్ 2026 సీజన్లో రైతులు నమోదు చేసుకోవలసిన పంటల వివరాలకు సంబంధించి ప్రామాణికరణ ఇకపై రైతులే స్వయంగా https:// karshak. ap.gov.in/ecrop/farmerack లింకు ద్వారా చేసుకోవచ్చని మండల వ్యవసాయాధికారి శుభకర్ తెలియజేశారు. అదే విధంగా రైతుల ప్రామాణికరణకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా రాష్ట్ర ప్రభుత్వంఇకపైసచివాలయంలో పనిచేస్తున్న అందరి ఉద్యోగులకు ప్రత్యేకమైన యాప్ రూపొందించిందని, దాని ద్వారా అన్ని శాఖలకు సంబంధించిన ఉద్యోగులు రైతులతో ప్రామాణికరణ చేయించాలని రాష్ట్ర ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆదేశించిందని తెలియజేశారు. ఈయాప్ మండలంలోని అన్ని సచివాలయాల గ్రూపుల్లోనూ షేర్ చేయడం జరిగిందని, కావున రైతులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని సులువుగా ఎక్కడైనా ప్రామాణికరణను అందించవచ్చని తెలిపారు. ఈ విషయాన్ని జిల్లాకలెక్టర్, ఎంపీడీవో ల ద్వారా అన్ని మండలాల సచివాలయ సిబ్బందికి తెలియజేసి త్వరగా ఈ పంట,ఈ కేవైసీ త్వరగా పూర్తి అయ్యేలా ఆదేశాలనుజారీచేయడంజరిగినది అని విలేకరులకు తెలియజేశారు..

## కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం

వైసీపీ గుడిబండ మండలం బిసి సెల్ అధ్యక్షుడు

జమ్ములబండ పాండురంగప్ప

మడకశిర, అక్టోబర్ 12,మనంన్యూస్: కలియుగదైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గుడిబండ మండలం బిసి సెల్ అధ్యక్షుడు జమ్ములబండ పాండురంగప్ప యాదవ్ తో పాటు స్నేహితులు కలసి దర్శించుకున్నారు. పాండురంగప్ప శ్రీవారికి తన తలనీలలు సమర్పించారు. ఈ సందర్భంగా స్వామి వారి పూజలో పాల్గొని మహా మంగళ హారతి, తీర్థ ప్రసాదం స్వీకరించి తమ మొక్కుబడిని తీర్చుకున్నారు.



# బలవంతపు భూసేకరణ ఆపాలి .. గుడిపల్లి రిజర్వాయర్ ప్రతిపాదన విరమించాలి




సోమందేపల్లి టౌన్ అక్టోబర్ 12 మనంన్యూస్ : 2013 భూ సేకరణ చట్టాన్ని అమలు చేయాలని గుడిపల్లి గ్రామ ప్రజలు ఆంధ్ర ప్రదేశ్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద సోమవారం నిరసన ధర్నా చేపట్టారు. గుడిపల్లి రిజర్వాయర్ ప్రతిపాదనను విరమించుకొని మా గ్రామ ప్రాచీన దేవాలయం అయిన శ్రీ సజ్జగంట రంగనాథ స్వామి దేవాలయం , మా భూములు , మా బోరు బావులు , పండ్ల తోటలు , పశువులు , గొర్రెలు మేకలతో పాటు మా జీవనోపాధిని కాపాడాలని తాసిల్దార్ మారుతికి వినతిపత్రం అందించారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద రిజర్వాయర్ వ్యతిరేక పోరాట కమిటీ సభ్యులు పెద్ద సుబ్బన్న రంగప్ప అధ్యక్షతన నిరసన ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కమిటీ సభ్యులు పెద్దన్న మరియు పెద్ద సుబ్బన్న రంగప్పలు మాట్లాడుతూ గుడిపల్లి గ్రామ చిన్న , సన్న , పేద , దళిత , గిరిజన రైతులు పరిశ్రమలకు మరియు ప్రభుత్వ అభివృద్ధి పనులకు వ్యతిరేకం కాదని తెలిపారు. అందుకు అనుగుణంగానే ఇప్పటికే పరిశ్రమల కోసం ఎస్ ఎల్ ఏ పి, బెల్, ఎయిర్ బస్సు ఏర్పాటుకు భవిష్యత్ అవసరాల కోసం ఏపీఐఐసి ద్వారా 1100 ఎకరాలు ఇచ్చి సహకరించామన్నారు. ఇప్పటికే భూములు కోల్పోయిన మా కుటుంబాల జీవనం ప్రశ్నార్థకంలో ఉంది . మరో మారు సాగు , త్రాగునీరు పేరు చెప్పి మా గ్రామంలో రిజర్వాయర్ ప్రతిపాదన చేయడం మా కుటుంబాలను తీవ్ర ఆందోళనకు గురి చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే గ్రామంలో పలు దపాలుగా వేలాది ఎకరాలు భూసేకరణ చేయడం 2013 భూ సేకరణ చట్టానికి విరుద్ధమని భావిస్తు గుర్తు చేశారు. మా గ్రామానికి నష్టం చేసే రిజర్వాయర్ రద్దు కోసం అవసరమైతే మా గ్రామం నుండి గౌరవ మంత్రి సబితమ్మ ఇంటి వరకు పాదయాత్ర చేపట్టి మా ప్రాణాలు పణంగా పెట్టి పోరాడుతామని హెచ్చరించారు. రిజర్వాయర్ వల్ల ఉమ్మడి కుటుంబాలను విచ్ఛిన్నం చేసి, ఏడాదికి 3 పంటలు పండి , వందలాది పశువులు , వేలాది గొర్రెలుమేకలు ,పండ్లతోటలు వల్లఉపాధిపొంది ఆహ్లాదకరమైన మా జీవనానికి ప్రభుత్వాలు అడ్డు తగలడం సమంజసం కాదన్నారు. ఇంకా మా విశ్వాసం భక్తి శ్రీకృష్ణదేవరాయల నాటి మా గ్రామ రక్షణ ప్రాచీన శ్రీ సజ్జగంట రంగనాథ స్వామి దేవాలయానికి నష్టం కలిగే గుడిపల్లి రిజర్వాయర్ ను వ్యతిరేకిస్తూ ఎంతకైనా పోరాడుతామన్నారు. స్పందించిన తహసీల్దార్ మాట్లాడుతూ ఇప్పటి వరకు ఉన్నతాధికారులు నుండి ఎటువంటి ఆదేశాలు లేదా ఇరిగేషన్ నుండి ప్రతిపాదనలు కానీ లేవని మరింత నిర్దిష్ట సమాచారం రెండు రోజుల్లో తెలుపుతామన్నారు. ఈకార్యక్రమంలో గుడిపల్లి గ్రామ ప్రజలు ఎస్ ఆర్ సజ్జప్ప , వెంకట రమణ , ముద్దప్ప , లక్ష్మీనారాయణ , వెంకటప్ప , నరసింహులు , అంజనప్ప,రంగా ,వెంకటేష్ , శ్రీ నివాసులు , సజ్జప్ప ,లక్ష్మీనారాయణ ,మూర్తి , చంద్ర ,దినేష్ ,ఆదినారాయణ ,కళ్యాణ్ ,అంజి ,శ్రీరాములు పాల్గొన్నారు.

# పేకాట రాయుళ్లకు కూడేరు పోలీసుల స్ట్రాంగ్ వార్నింగ్..

- దొరికితే చట్టపరంగా గట్టి చర్యలు.



కూడేరు అక్టోబర్ 12 (మనం న్యూస్): సెలవుల సాకుతో జూదానికి అలవాటుపడి, పచ్చని సంసారాలను కుటుంబాలను రోడ్డున పడేస్తున్న పేకాట రాయుళ్లకు కూడేరు మండల సీఐ రాజు తీవ్రస్థాయిలో హెచ్చరికలు జారీ చేశారు. గుట్టు చప్పుడు కాకుండా పేకాట స్థావరాలు నిర్వహిస్తూ, యువతను పెడదోవ పట్టిస్తే సహించేది లేదని ఆయన తెగేసి చెప్పారు. కూడేరు మండలంలో పేకాట రాయుళ్ళు తస్మాత్ జాగ్రత్త,ఇకపై మీ ఆటలు సాగవు. దొరికారంటే మీకు జైలు శిక్ష అనిఅంటూ ఆయన ఇచ్చిన వార్నింగ్ ప్రస్తుతం మండలంలోని జూదరుల గుండెల్లో వణుకు పుట్టిస్తోంది. రహస్య స్థావరాలపై ప్రత్యేక పోలీస్, నిఘా కొంతకాలంగా కూడేరు మండలంలోని పలు గ్రామాలు, తోటలు, పొలాల గట్లు, నిర్మానుష్య ప్రాంతాలను అడ్డాగా చేసుకుని పేకాట తంతు నడుపుతున్నట్లు పోలీసులకు పక్కా సమాచారం ఆయా గ్రామాల నుండి అందింది. దీనిపై సీఐ రాజు స్పందిస్తూ, జూదం ఆడటం చట్టరీత్యా నేరమని, ఇలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాల వల్ల ఎన్నో కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపై కూడేరు మండల వ్యాప్తంగా ప్రత్యేక నిఘా బృందాలను ఏర్పాటు చేశామని, ఎక్కడ పేకాట ఆడుతున్నట్లు సమాచారం వచ్చినా క్షణాల్లో అక్కడ పోలీసులు ల్యాండ్ అవుతారని హెచ్చరించారు. నిర్వాహకులకు, ఆటగాళ్లకు సీరియస్ కౌంటర్..."కేవలం పేకాట ఆడేవారే కాదు... వారికి స్థావరాలు కల్పించే తోటల, ఇళ్ల యజమానులపై కూడా కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం. పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చిన తర్వాత ఎలాంటి రికమండేషన్లు పనిచేయవు. చట్టం తన పని తాను చేసుకుపోతుంది. అని సీఐ రాజు అత్యంత కఠినమైన పదజాలంతో హెచ్చరించారు. ప్రజలు సమాచారం అందించాలికూడేరు మండల పరిసర ప్రాంతాల్లో ఎక్కడైనా పేకాట క్లబ్‌లు, జూద స్థావరాలు నిర్వహిస్తుంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సీఐ రాజు ప్రజలను కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా రహస్యంగా ఉంచుతామని ఆయన స్పష్టం చేశారు. జూదానికి బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దని, ముఖ్యంగా యువత ఇలాంటి వ్యసనాలకు దూరంగా ఉండి బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు..

# తాగునీటి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు

- మంత్రి సత్యకుమార్ ఆదేశాలతో అధికారుల అప్రమత్తం
- కునుకుంట్ల ఎస్సీ కాలనీలో పునరుద్ధరించిన సరఫరా





ధర్మవరం, అక్టోబరు 12, మనంన్యూస్ : ధర్మవరం నియోజకవర్గంలో తాగునీటి సమస్యల పరిష్కారానికి అధికారులు తక్షణ చర్యలు చేపట్టారు. నీటి ఎద్దడి ఉన్న గ్రామాలు, కాలనీలను గుర్తించి సరఫరాను పునరుద్ధరించాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్‌తో పాటు గ్రామీణ నీటి సరఫరా (ఆర్‌డబ్ల్యుఎస్) అధికారులను అప్రమత్తం చేశారు. కలెక్టర్‌తో సమీక్ష...నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో తాగునీటి సమస్యలు ఉన్నట్లు ఆదివారం మంత్రి దృష్టికి రావడంతో స్పందించారు. సత్యసాయి జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి ఏయే మండలాల్లో, గ్రామాల్లో నీటి ఎద్దడి ఉందో గుర్తించాలని సూచించారు. సరఫరాకు ఆటంకంగా ఉన్న సమస్యలను పరిశీలించి, అవసరమైన మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. పైప్‌లైన్ల మరమ్మతులకు ప్రాధాన్యం....గ్రామాల్లో ఓవర్‌హెడ్ సర్వీస్ రిజర్వాయర్లు (ఓహెచ్‌ఎస్‌ఆర్), పైప్‌లైన్లు, పంపింగ్ వ్యవస్థల్లో తలెత్తిన సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని మంత్రి స్పష్టం చేశారు. మరమ్మతుల కారణంగా నిలిచిపోయిన నీటి సరఫరాను పునరుద్ధరించాలని, సమస్య పూర్తిగా పరిష్కారమయ్యే వరకు అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. కునుకుంట్లలో సరఫరా పునరుద్ధరణ.... మంత్రి ఆదేశాలతో తాడిమర్రి మండలం కునుకుంట్ల గ్రామంలోని ఎస్సీ కాలనీలో తాగునీటి సరఫరాకు అడ్డంకిగా ఉన్న ఓహెచ్‌ఎస్‌ఆర్ పైప్‌లైన్‌కు మరమ్మతులు చేపట్టారు. పనులు పూర్తిచేసి సోమవారం నీటి సరఫరాను పునరుద్ధరించారు. ఇదే తరహాలో నీటి ఎద్దడి ఉన్న ఇతర ప్రాంతాల్లోనూ సమస్యలను గుర్తించి మరమ్మతులు చేపడుతున్నారు. మూడు మండలాలపై ప్రత్యేక దృష్టి... బత్తలపల్లి, ముదిగుబ్బ, తాడిమర్రి మండలాల్లో తాగునీటి సమస్యలు ఉన్న ప్రాంతాలను గుర్తించి, పరిస్థితులకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. నీటి ట్యాంకులు, పైప్‌లైన్లు, పంపింగ్ వ్యవస్థల్లో మరమ్మతులు అవసరమైన చోట పనులను వేగవంతం చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించి క్షేత్రస్థాయిలో పరిష్కారం చూపాలని మంత్రి ఆదేశించారు.

# పల్లెల్లో పొలిటికల్ హీట్.. ఆశావహుల్లో టెన్షన్!




**గార్లదిన్నె, అక్టోబర్ 12 మనంన్యూస్:** పల్లెల్లో పొలిటికల్ హీట్ ఆశావహుల్లో టెన్షన్ గ్రామాల్లో రాజకీయ సందడి మొదలైంది. ఎన్నికలపై ఆశలు పెట్టుకున్న నాయకుల్లో హడావుడి పెరిగింది! సర్పంచ్, ఎంపీటీసీ స్థానాలను దక్కించుకునేందుకు ఆశావహులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేస్తుండగా, మరోవైపు రాజకీయ పార్టీల నాయకులు అభ్యర్థుల ఎంపికపై దృష్టి సారిస్తున్నారు. దీంతో గార్లదిన్నె మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల వాతావరణం క్రమంగా



వేడెక్కుతోంది. ఆశావహుల ప్రయత్నాలు ముమ్మరం! గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయాలని భావిస్తున్న నాయకులు ప్రజలతో మమేకమవుతూ తమకు అనుకూల పరిస్థితులను అంచనా వేసుకుంటున్నారు. గ్రామాల్లో తమకున్న పరిచయాలు, ప్రజలతో సంబంధాలు, గతంలో చేపట్టిన కార్యక్రమాలనుప్రస్తావిస్తూ మద్దతు కూడగట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. సర్పంచ్, ఎంపీటీసీ స్థానాలపై ఆశలు పెట్టుకున్న పలువురు నాయకులు తమ రాజకీయ భవిష్యత్తుపై లెక్కలు వేసుకుంటున్నారు. అభ్యర్థుల ఎంపికపై పార్టీల కసరత్తు! గ్రామస్థాయిలో బలమైన నాయకులను గుర్తించడం, ఆశావహులతో చర్చలు జరపడం, స్థానిక రాజకీయ పరిస్థితులను పరిశీలించడం వంటి అంశాలపై రాజకీయ పార్టీల నాయకులు దృష్టి సారిస్తున్నారు. అభ్యర్థుల ఎంపికలో ప్రజాదరణ, స్థానిక పరిస్థితులు, సామాజిక సమీకరణాలు కీలకంగా మారే అవకాశముండటంతో నాయకులు ఆచితూచి అడుగులు వేస్తున్నారు. టీ దుకాణాల వద్ద ఎన్నికల చర్చలు! గ్రామాల్లోని ప్రధాన కూడళ్లు, టీ దుకాణాలు, జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఎన్నికల గురించే చర్చలు సాగుతున్నాయి. మన గ్రామంలో సర్పంచ్‌గా ఎవరు పోటీ చేస్తారు? ఎంపీటీసీ బరిలోఎవరునిలుస్తారు? ఏపార్టీ ఎవరికి అవకాశం కల్పిస్తుంది? అనే ప్రశ్నలు గ్రామస్తుల్లో ఆసక్తిని పెంచుతున్నాయి. ఆశావహుల పేర్లపై చర్చలు



జరుగుతుండటంతో గ్రామాల్లో రాజకీయ సందడి కనిపిస్తోంది. అధికారిక ప్రకటనపై ఆసక్తి!... ఎన్నికల నిర్వహణకు సంబంధించి అధికారిక షెడ్యూల్, ఇతర వివరాలపై స్పష్టత వచ్చిన తర్వాత గ్రామాల్లో రాజకీయ కార్యకలాపాలు మరింత ఊపందుకునే అవకాశం ఉంది. అప్పటివరకు ఆశావహుల ప్రయత్నాలు, పార్టీల అంతర్గత చర్చలు, స్థానికరాజకీయసమీకరణాలు గ్రామీణ రాజకీయాల్లో ఆసక్తికరంగా మారనున్నాయి. మొత్తంగా గార్లదిన్నె మండలంలోని పల్లెల్లో ఎన్నికల సందడి మొదలవడంతో రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలక



# చోళసముద్రంలో వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

– శ్రీ గాయత్రీ దేవిగా దర్శనమిస్తున్న శ్రీ చౌడేశ్వరి అమ్మవారు



**లేపాక్షి, అక్టోబర్ 12 మనంన్యూస్:** మండలంలోని చోళసముద్రం గ్రామంలో కొలువైన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా అమ్మవారిని శ్రీ గాయత్రీ దేవిగా అలంకరించి భక్తులకు దర్శనమిస్తున్నారు. రమామణి చారిటబుల్ ట్రస్ట్ అధినేత, లేపాక్షి ఆలయ మాజీ చైర్మన్, సమాజ సేవలో నిత్యం నిమగ్నమై నిస్వార్ధపరంగా ధర్మం పట్ల కృషి చేస్తున్నటువంటి సమాజ సేవకులు కరణం శ్రీ రమానందన్, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.



# ధర్మవరం దుర్గమ్మ ఆలయంలో వైభవంగా దసరా ఉత్సవాలు...

– పార్వతీదేవి అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు.. విద్యుత్ దీపాలంకరణతో ఆలయానికి ప్రత్యేక శోభ



**ధర్మవరం, అక్టోబరు 12 మనంన్యూస్ :** పట్టణంలోని దుర్గమ్మ ఆలయంలో దసరా ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం అమ్మవారిని పార్వతీదేవిగా సర్వాంగ సుందరంగా ఆలయ అర్చకుడు రామాంజనేయులు అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు. వివిధ రకాల పూలు, అలంకరణ సామగ్రితో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించడంతో ఆలయం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. దసరా ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయానికి ఇరువైపులా ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. దీపాల వెలుగులతో ఆలయ పరిసరాలు ఆహ్లాదకరంగా మారాయి. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీపాలు వెలిగించి అమ్మవారిపై తమకున్న భక్తిశ్రద్ధలను చాటుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈవో వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దర్శనానికి వచ్చే భక్తులకు



అవసరమైన సౌకర్యాలు కల్పించడంతో పాటు ఉత్సవాలు సజావుగా జరిగేలా చర్యలు చేపట్టారు. పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. దసరా ఉత్సవాల సందర్భంగా ఆలయంలో నెలకొన్న భక్తి వాతావరణం, విద్యుత్ దీపాలంకరణ, అమ్మవారి ప్రత్యేక అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.



# రంగు మారిన తాగునీరు

– సంజయ్‌నగర్‌లో మురికినీటి సరఫరా – ఆందోళన వ్యక్తం చేస్తున్న స్థానికులు

**ధర్మవరం, అక్టోబరు 12 మనంన్యూస్ :** పట్టణంలోని సంజయ్‌నగర్‌లో సోమవారం మురికినీటిని పోలిన రంగు మారిన తాగునీరు సరఫరా కావడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. కుళాయిల ద్వారా వచ్చిన నీరు రంగు మారి ఉండటంతో తాగేందుకు ఎలా వినియోగించాలని వారు ప్రశ్నిస్తున్నారు. మున్సిపల్ ఇంజినీరింగ్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఇలాంటి పరిస్థితి నెలకొందని స్థానికులు ఆరోపిస్తున్నారు. పట్టించుకోని అధికారులు? ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాల్సిన అధికారులు సరఫరా నాణ్యతపై తగిన పర్యవేక్షణ చేయడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాగునీటి పైప్‌లైన్లను పరిశీలించి, సమస్యకు కారణాలను గుర్తించాలని కోరుతున్నారు. రంగు మారిన నీటిని సరఫరా చేయడం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. స్వచ్ఛమైన నీరు అందించాలి...మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలని సంజయ్‌నగర్ వాసులు కోరుతున్నారు. పైప్‌లైన్లను తనిఖీ చేసి, నీటి నాణ్యతను పరీక్షించిన అనంతరం స్వచ్ఛమైన తాగునీటిని సరఫరా చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మున్సిపల్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.





# ప్రశాంత ఎన్నికలకు పోలీసుల పాదయాత్ర

– ఉడేగోళం, బ్రహ్మసముద్రంలో గ్రామస్థులకు అవగాహన



**కణేకల్ అక్టోబరు 12 మనంన్యూస్ :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా, భయాందోళనలకు తావులేకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని రాయదుర్గం గ్రామీణ వృత్తాధికారి కె. వెంకటరమణ, కణేకల్ ఎస్సై వై. నాగమధు సూచించారు. సోమవారం కణేకల్ మండలంలోని ఉడేగొలం, బ్రాహ్మసముద్రం గ్రామాల్లో పోలీసు సిబ్బందితో కలిసి వారు పాదయాత్ర నిర్వహించి, గ్రామస్థులకు ఎన్నికలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామస్థులతోసమావేశమైన అధికారులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఓటర్లను ప్రలోభపెట్టే చర్యలకు ఎవరూ పాల్పడరాదని, ప్రతి ఒక్కరూ నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను సహించబోమని స్పష్టం చేశారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడేవారిపైచట్టప్రకారంకఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేందుకు ప్రజలు పోలీసులకుసహకరించాలనికోరారు. గ్రామాల్లో అనుమానాస్పదవ్యక్తులు లేదా శాంతిభద్రతలకు భంగం కలిగించే ఘటనలు కనిపిస్తే వెంటనే పోలీసుల దృష్టికితీసుకురావాలనిసూచించారు. ప్రజలందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలోపోలీసు సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.



## శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యమివ్వాలి

### కనేకల్ పోలీసు సిబ్బందికి కళ్యాణదుర్గం డీఎస్పీ దైవ ప్రసాద్ సూచన



**కనేకల్, అక్టోబరు 12 మనంన్యూస్** : శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించాలని కళ్యాణదుర్గం ఉప పోలీసు అధికారి దైవ ప్రసాద్ సిబ్బందికి సూచించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆయన సోమవారం కనేకల్ పోలీసు స్టేషన్‌ను సందర్శించారు.ఈ సందర్భంగా పోలీసు స్టేషన్‌లో నిర్వహిస్తున్న వివిధ రికార్డులతో పాటు కేసులకు సంబంధించిన పత్రాలను పరిశీలించి, వాటి నిర్వహణ తీరును సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని, రికార్డులను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని తెలిపారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతవాతావరణంలో జరిగేలా అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని పోలీసుసిబ్బందికిదిశానిర్దేశం చేశారు.ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు.



## గ్లోబల్ హార్టికల్చర్ హబ్ వారోత్సవాలు



**గార్లదిన్నె, అక్టోబర్ 12 మనంన్యూస్**: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'గ్లోబల్ హార్టికల్చర్ హబ్-రాయలసీమ రైజింగ్' కార్యక్రమంలో భాగంగా గార్లదిన్నె మండలంలో అక్టోబర్ 12 నుంచి 17వ తేదీ వరకు వారోత్సవాలునిర్వహించనున్నారు.ఈ నేపథ్యంలో సోమవారం మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్, ఉద్యాన అధికారి రత్నకుమార్ రైతు సేవా కేంద్రాలసిబ్బందికి రాయలసీమసమగ్ర ఉద్యానఅభివృద్ధి కార్యక్రమం పథకాలపై అవగాహన కల్పించారు.వారోత్సవాల్లో భాగంగా మండలంలోని అన్ని రైతుసేవా కేంద్రాల పరిధిలో రైతులకు పథకాల అర్హతలు, ప్రభుత్వ సహాయం వివరించడంతో పాటుఅర్హులనుంచిదరఖాస్తులు స్వీకరించనున్నారు. చిన్న, సన్నకారు రైతులు, ఎస్సీ, ఎస్టీ, మహిళా రైతులకు ప్రాధాన్యత ఇవ్వ నున్నట్లు అధికారులు తెలిపారు. అర్హులైన ఉద్యాన రైతులు తమ సమీప రైతు సేవా కేంద్రాన్నిసంప్రదించిఈ అవకాశాన్నిసద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలోశ్రీవాణి,హరి, రైతుసేవాకేంద్రాలసిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## మడకశిరలో 27వ రోజులకు చేరుకున్న గ్రామ రెవెన్యూ సహాయకుల నిరసనలు

**మడకశిర, అక్టోబర్ 12,మనంన్యూస్:** తమ న్యాయమైన 3 డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ మడకశిరలో గ్రామ రెవెన్యూ సహాయకులు చేపట్టిన సమ్మె నిరసన కార్యక్రమాల్లో భాగంగా సోమవారంనకు 27 వ రోజుకూడా వారు నిరసన కార్యక్రమంను కొనసాగించారు. ఈ సందర్బంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ న్యాయయమైన తమ 3 డిమాండ్లు పట్ల ప్రభుత్వం స్పందించి వెంటనే పరిష్కరించాలని లేని పక్షంలో తమ నిరసనలనుమరింతఉధృతంచేస్తామన్నారు.మండలంలోనివిఆర్ఏలు పాల్గొన్నారు.



# పెనుకొండలో రూ.22 కోట్లతో అభివృద్ధి పనులు

### - మంత్రి సవితమ్మ చొరవతో 23 వార్డుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు

**పెనుకొండ అక్టోబర్ 12 మనంన్యూస్ :** పట్టణంలోని 23 వార్డుల్లో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా రాష్ట్ర బీసీ సంక్షేమం, ఈడబ్ల్యూఎస్ చేనేత,జౌళి శాఖల మంత్రి సవితమ్మ ప్రత్యేక చొరవతో సుమారు రూ.22 కోట్ల నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ఇతర అభివృద్ధి పనులు మంజూరయ్యాయి. ఇందులో భాగంగా సోమవారం టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి నాయకులు పెనుకొండ మున్సిపాలిటీ పరిధిలోని పలు కాలనీల్లో పర్యటించి, వివిధ అభివృద్ధి పనులకు భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఇటీవల రూ.3.5 కోట్ల వ్యయంతో నిర్మించనున్న నూతన మున్సిపల్ కార్యాలయ భవనానికి మంత్రి సవితమ్మ భూమిపూజ నిర్వహించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. మంత్రి సూచనల మేరకు కూటమి నాయకులు సోమవారం పలు కాలనీల్లో పర్యటించి మంజూరైన నిధులతో చేపట్టనున్న పనులకు శ్రీకారం చుట్టారు.కాలనీల వారీగా అభివృద్ధి పనులు:శ్రీరాములయ్య కాలనీ రూ.9.60 లక్షలతో డ్రైనేజీ నిర్మాణం, మారుతి నగర్ రూ.9 లక్షలతో అభివృద్ధి ,జీఐసీ కాలనీ రూ.16 లక్షలతో అభివృద్ధి ,న్యూ కాలనీ రూ.10 లక్షలతో అభివృద్ధి , పరమేశ్వరపురం రూ.12 లక్షలతో అభివృద్ధి వజ్రాలపేట రూ.32 లక్షలతో అభివృద్ధి,దర్గా పేట రూ.22లక్షలతోఅభివృద్ధి,అర్బన్ కాలనీ రూ.5.40 లక్షలతో అభివృద్ధి బోయపేట రూ.15 లక్షలతో అభివృద్ధి,వీఆర్ పల్లి రూ.6 లక్షలతో అభివృద్ధి, ఇస్లాపురంరూ.6.40లక్షలతోఅభివృద్ధి అదేవిధంగా ఇస్లాపురం గ్రామంలో రోడ్డు విస్తరణ పనులకు కూడా భూమిపూజ నిర్వహించారు.ఈ పనులు పూర్తయితే ఆయా కాలనీల్లో రహదారులు, మురుగునీటి పారుదల వ్యవస్థ మెరుగుపడి ప్రజలకు



మెరుగైన మౌలిక సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి. పెనుకొండ పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు మంత్రి సవితమ్మ కృషి చేస్తున్నారని కూటమి నాయకులు తెలిపారు .ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ కన్వీనర్ శ్రీరాములు, నాయకులు త్రివేంద్ర, బాబుల్ రెడ్డి, రామలింగ, హుజూర్, షౌకత్, రఘువీరా, ప్రభంజన్ స్వామి, బండా నూర్, ఎమ్మార్పీఎస్ పెద్దన్న, పులుగూర శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం, బోయ సోము, మల్లికార్జున, లక్ష్మీదేవి, చంద్రకాంతమ్మ, నారాయణ నాయక్, కౌన్సిలర్లు సప్తగిరి, హనుమంతుతో పాటు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈ-ధ్రువీకరణ కోసం రైతుల అవస్థలు

■ వ్యవసాయ కార్యాలయానికి తాళాలు.. గంటల తరబడి పడిగాపులు ■ అధికారుల కోసం ఎదురుచూసి వెనుదిరిగిన రైతులు

**డి.హీరేహాళ్, అక్టోబరు 12 మనంన్యూస్ :** రైతుల సమస్యల పరిష్కారంలో అధికారుల నిర్లక్ష్యం మరోసారి చర్చనీయాంశమైంది. ఈ-ధ్రువీకరణ చేయించుకునేందుకు డి.హీరేహాళ్ మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయానికి వచ్చిన రైతులకు నిరాశే ఎదురైంది. కార్యాలయానికి తాళాలు వేసి ఉండటం, సంబంధిత అధికారులు అందుబాటులో లేకపోవడంతో రైతులు గంటల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొంది. వ్యవసాయ పనులను పక్కనపెట్టి కార్యాలయానికి వచ్చినా తమ పని పూర్తికాకపోవడంతో వారు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

పనులు వదిలి వచ్చినా తప్పని ఎదురుచూపులు...ప్రభుత్వ సేవలు పొందేందుకు అవసరమైన ఈ-ధ్రువీకరణ కోసం మండలంలోని వివిధ ప్రాంతాల నుంచి రైతులు వ్యవసాయ కార్యాలయానికి చేరుకున్నారు. అయితే అక్కడ కార్యాలయం మూసి ఉండటంతో తమ సమస్యను ఎవరికి చెప్పుకోవాలో తెలియక ఇబ్బందులు పడ్డారు. వ్యవసాయ పనులు అత్యంత కీలకంగా ఉన్న సమయంలో వాటిని పక్కనపెట్టి కార్యాలయానికి రావాల్సి వచ్చిందని, తీరా వచ్చిన తరువాత అధికారులు అందుబాటులో లేకపోవడంతో సమయం వృథా అయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

రైతులకు అవసరమైన సేవలను సకాలంలో అందించాల్సిన వ్యవసాయ శాఖ కార్యాలయంలోనే ఇలాంటి పరిస్థితులు ఎదురుకావడం పట్ల పలువురు అసంతృప్తి వ్యక్తం చేశారు. కార్యాలయానికి వచ్చే రైతులకు ముందస్తు సమా చారం ఇవ్వకుండా, నిర్ణీత సమయాల్లో అధికారులు అందుబాటులో లేకపోతే తాము ఎన్నిసార్లు కార్యాలయాల చుట్టూతిరగాలని ప్రశ్నించారు.రైతుల సమస్యల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

ఉన్నతాధికారులు స్పందించేనా?...ఈ ఘటనపై సంబంధిత శాఖ ఉన్నతాధి



కారులుస్పందించి,కార్యాలయం మూసిఉండటానికి గలకారణాలను పరిశీలించాలని రైతులు కోరుతున్నారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం జరి గిందాఅనే అంశంపైవిచారణ జరిపి, బాధ్యులుంటే తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.రైతులు తమపనులనువదులుకొనికార్యాలయాలవద్ద గంటలతరబడివేచి ఉండాల్సినపరిస్థితి పునరావృతంకాకుండా చర్యలుచేపట్టాలని కోరుతున్నారు.వ్యవసాయశాఖ అధికారులు నిర్ణీతసమయాల్లో అందుబాటులో ఉంటూ రైతులకుఅవసరమైన సేవలను సకాలంలో అందించాలని, వారి ఇబ్బందులను పరిష్కరించడంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# భూములకు పట్టాలివ్వాలని రైతుల ధర్నా



**చిలమత్తూరు, అక్టోబర్ 12, మనంన్యూస్ :** గత 60 సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటున్న తమ భూములను ప్రభుత్వ అధికారులు లాక్కొంటున్నారని ఆరోపిస్తూ మండలంలోని శెట్టిపల్లికి చెందిన రైతులు తహసీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. రైతు కూలీ సంఘాల నాయకులు మాట్లాడుతూ.. శెట్టిపల్లి గ్రామ పొలంలో సర్వే నంబర్ 126 /2 లెటర్ లో ఉన్న తోపు పరం కింద భూమిని గత 60 సంవత్సరాల నుండి రైతులు సాగు చేసుకుంటూన్నారని తెలిపారు. ఈ భూమే జీవనధారంగా 14 రైతులు కుటుంబాలు జీవిస్తున్నాయని చెప్పారు. రైతుల సాగులో ఉండి, పరంబోకు కింద ఉన్న భూమిని రాత్రికి రాత్రిలోనే అడంగల్ మార్పు చేసి, అపాయింట్ మెంట్లుగా మార్చారని ఆరోపించారు. రైతులకు అన్యాయం జరగకుండా చూడాలని కోరారు. రైతులకు భూ హక్కు పట్టాలిచ్చి పాసుపుస్తకాలు మంజూరు చేయమని కలెక్టర్, ఆర్‌డిఓ, ఎమ్మార్వోకు మొరపెట్టుకున్నా స్పంది ంచడం లేదని విమర్శించారు. న్యాయం జరగకపోతే రిలే నిరాహార దీక్షలుచేపడతామని హెచ్చరిస్తూ ఎమ్మార్వో ప్రసన్న లక్ష్మీనారాయణకు వినతి పత్రం అందజేశారు.





రైతుల నిరసన నేపథ్యంలో సంబంధిత భూముల క్షేత్రస్థాయి పరిశీలనకు స్థానిక విఆర్ఓ రామాంజినేయులను తహసీల్దార్ పంపించారు. రైతులకు న్యాయం చేస్తామని తహసీల్దార్ హామీ ఇవ్వడంతో రైతులు, నాయకులు ధర్నా కార్యక్రమాన్ని విరమించుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘాల నాయకులు సుధాకర్, ప్రవీణ్ కుమార్, డి.సురేష్ బాబు, జయలక్ష్మి, చంద్రకళ, ఆదినారాయణప్ప, రైతులు శ్రీనివాస్, రామచంద్ర, చంద్రశేఖర్, రవిశంకర్, నాగరాజు, వెంకటరమణ, నారాయణస్వామి, సౌభాగ్య, జయమ్మ, మాధవి, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# ధర్మవరం మున్సిపల్ పీఠంపై ఉత్కంఠ...!

■ రిజర్వేషన్లు ఒక ఎత్తు.. అభ్యర్థుల ఖరారు మరో ఎత్తు! ■ అన్‌రిజర్వ్‌డ్ కేటాయింపుతో మారిన రాజకీయ సమీకరణాలు.. కూటమి అభ్యర్థి ఎవరన్నదానిపై ఆసక్తికర చర్చ.. ■ వైకాపా వ్యూహం ఎలా ఉండబోతోంది..?







**ధర్మవరం, అక్టోబర్ 12, మనం న్యూస్ :** ధర్మవరం మున్సిపల్ చైర్‌పర్సన్ స్థానం అన్‌రిజర్వ్‌డ్‌గా కేటాయించినట్లు ప్రచారం జరుగుతుండటంతో పట్టణ రాజకీయాల్లో ఆసక్తికర చర్చ మొదలైంది. రిజర్వేషన్ల ప్రకటన నేపథ్యంలో మున్సిపల్ పీఠాన్ని దక్కించుకునేందుకు ప్రధాన రాజకీయ పార్టీలు ఎలాంటి వ్యూహాలు అనుసరిస్తాయన్న అంశం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా కూటమిలోని తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీల నుంచి చైర్‌పర్సన్ అభ్యర్థి ఎవరన్న ప్రశ్న రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.

కూటమిలో అభ్యర్థి ఎంపికపై ఆసక్తి...ధర్మవరం పట్టణంలోని కాఫీ హోటళ్లు, టీ దుకాణాలు, ప్రధాన కూడళ్ల వద్ద ఎక్కడ చూసినా స్థానిక రాజకీయాలపైనే చర్చలు సాగుతున్నాయి. చైర్‌పర్సన్ స్థానం అన్‌రిజర్వ్‌డ్‌గా ఖరారైతే వివిధ సామాజిక, రాజకీయ వర్గాలకు చెందిన ఆశావహులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేసే అవకాశం ఉంది. అయితే కూటమిలోని మూడు పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు, అభ్యర్థి ఎంపిక, నాయకుల మధ్య సమన్వయం వంటి అంశాలు కీలకంగా మారనున్నాయి. చైర్‌పర్సన్ పదవిని ఏ పార్టీకి కేటాయిస్తారు? స్థానిక నాయకత్వానికి ప్రాధాన్యం ఇస్తారా? లేక పార్టీ అధిష్ఠానం నిర్ణయమే తుది అవుతుందా? అన్న ప్రశ్నలు రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్నాయి. అయితే ఇప్పటివరకు అభ్యర్థి ఎంపికపై అధికారిక ప్రకటన వెలువడకపోవడంతో ఆశావహుల్లో ఉత్కంఠ కొనసాగుతోంది.

:వైకాపా వ్యూహం ఎలా ఉండబోతోంది..?మరోవైపు ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కూడా తన వ్యూహాలకు పదును పెట్టే దిశగా అడుగులు వేస్తున్నట్లు స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. కూటమి అభ్యర్థి ఎవరన్నది స్పష్టమైన తర్వాత, దానికి అనుగుణంగా తమ అభ్యర్థిని ఎంపిక చేయాలనే ఆలోచనలో వైకాపా నాయకత్వం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పాత్ర, ఆయన అనుచర వర్గాల అభిప్రాయాలు, స్థానిక నాయకుల సమన్వయం పార్టీ అభ్యర్థి ఎంపికలో ప్రాధాన్యం సంతరించుకునే అంశాలుగా కనిపిస్తున్నాయి. అయితే దీనిపై పార్టీ అధికారిక నిర్ణయం వెలువడాల్సి ఉంది.

48 వార్డుల రిజర్వేషన్లపై స్పష్టత ఎప్పుడు...?చైర్‌పర్సన్ స్థానం రిజర్వేషన్‌పై చర్చ జరుగుతున్నప్పటికీ, మిగిలిన 48 వార్డులకు సంబంధించిన రిజర్వేషన్లపై పూర్తి అధికారిక స్పష్టత రావాల్సి ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు సోషల్ మీడియాలో వార్డులవారీగా రిజర్వేషన్లు ఖరారైనట్లు కొన్ని వివరాలు ప్రచారంలోకి వస్తున్నాయి. అయితే ఎన్నికల అధికారులు అధికారికంగా ప్రకటించే జాబితానే ప్రామాణికం కానుంది. అందువల్ల సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న సమాచారాన్ని అధికారిక ప్రకటనతో సరిపోల్చుకున్న తర్వాతే నిర్ధారించుకోవాల్సి ఉంది.

రిజర్వేషన్లు ఒక ఎత్తు.. అభ్యర్థుల ఖరారు మరో ఎత్తు...! రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తయిన తర్వాత అభ్యర్థుల ఎంపిక వేగవంతమవుతుందని ఆశించినప్పటికీ, రాజకీయ పార్టీల్లో అంతర్గత చర్చలు, సీట్ల సర్దుబాటు, ఆశావహుల పోటీ వంటి అంశాలు ప్రక్రియను ప్రభావితం చేసే అవకాశం ఉంది. ముఖ్యంగా చైర్‌పర్సన్ స్థానం విషయంలో కూటమి తీసుకునే నిర్ణయం మిగిలిన వార్డుల అభ్యర్థుల ఎంపికపైనా ప్రభావం చూపవచ్చన్న చర్చ సాగుతోంది. మొత్తానికి ధర్మవరం మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రిజర్వేషన్ల ప్రకటన రాజకీయ వేడిని పెంచగా, ఇప్పుడు అందరి దృష్టి అభ్యర్థుల ఖరారుపైనే కేంద్రీకృతమైంది. కూటమి పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు ఎలా జరుగుతుంది? వైకాపా ఎలాంటి వ్యూహాన్ని అనుసరిస్తుంది? 48 వార్డుల రిజర్వేషన్లపై అధికారిక ప్రకటన ఎప్పుడు వస్తుంది? అని ధర్మవరం మున్సిపల్ రాజకీయ నాయకులు ఆశావాదులు ఎదురుచూస్తున్నారు.



## ఘనంగా తిప్పేస్వామి గృహంలో శ్రీ దుర్గమ్మ బ్రహ్మోత్సవాలు

తొమ్మిది రోజులపాటు వైభవంగా దసరా నవరాత్రి ఉత్సవాలు

భక్తిశ్రద్ధలతో అమ్మ వారి పతిమలు కొలువు..

నిత్యం అమ్మవారికి ప్రత్యేక పూజలు



**కనేకల్, అక్టోబరు 12 మనంన్యూస్:** దసరా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని కనేకల్ పట్టణంలోని బజాజ్ వాహన విక్రయశాల నిర్వాహకుడు తిప్పేస్వామి గృహంలో శ్రీ దుర్గమ్మ తల్లి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. తొమ్మిది రోజులపాటు అమ్మవారి ఉత్సవాలను వైభవంగా జరిపేందుకు ఏర్పాట్లు చేశారు. తిప్పేస్వామి గృహంలో శ్రీ దుర్గమ్మ తల్లి కొలువుదీరడంతో పాటు ప్రత్యేకంగా బొమ్మల కొలువును ఏర్పాటు చేశారు. దసరా నవరాత్రుల సందర్భంగా ప్రతిరోజూ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ భక్తులు దర్శించు కుంటున్నారు. తమ తల్లి భవాని ఆశీస్సులతో అమ్మవారి ఉత్సవాలను సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్నట్లు తిప్పేస్వామి తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు భక్తులను ఆకట్టుకోనుంది. తొమ్మిది రోజులపాటు ఇంటిల్లిపాదీ అమ్మవారి సేవలో పాల్గొంటూ పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పండుగను జరుపుకుంటున్నారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆమె అనుగ్రహాన్ని పొందాలని నిర్వాహకులు భక్తులను కోరుతున్నారు.

# జాదూ సికిందర్..!






■ అనంతపురం అర్‌అర్‌అర్ ఫంక్షన్‌హాల్‌లో జాదూగర్ సికిందర్ ఇంద్రజాలం
■ అడ్డగోలుగా టికెట్ ధరలు
■ పట్టించుకోని అధికారులు
■ సాధారణ ప్రజలకు మినహా మిగతా అందరికీ ఉచితం
■ కలెక్టర్ కార్యాలయ ఉద్యోగి కోసం 7.30 షో కి 5 గంటల నుంచి ఎదురుచూసిన విఆర్వో

**అనంతపురం అక్టోబరు 12 మనంన్యూస్ :** జాదూగర్ సికిందర్ ఇంద్రజాల ప్రదర్శన చుట్టూ టికెట్ల ధరలు, ఉచిత ప్రవేశాలు, అధికారుల వ్యవహారశైలిపై పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అనంతపురంలోని ఆర్‌ఆర్‌ఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్న ఈ ప్రదర్శనకు సంబంధించి సామాన్య ప్రేక్షకులకు ఒక నిబంధన, పలుకుబడి ఉన్నవారికి మరో నిబంధన అమలవుతోందా? అన్న విమర్శలు వినిపిస్తున్నాయి. టికెట్ల ధరల నిర్ణయం, ఉచిత ప్రవేశాల వ్యవహారంపై సంబంధిత అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**టికెట్ ధరలు అడ్డగోలుగా ఉన్నాయా?**

ఇంద్రజాల ప్రదర్శనను కుటుంబ సమేతంగా వీక్షించాలనుకునే సామాన్య ప్రజలకు టికెట్ల ధరలు భారంగా మారుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరోవైపు, సాధారణ ప్రేక్షకులు టికెట్లు కొనుగోలు చేసి ప్రదర్శనను వీక్షించాల్సి వస్తుండగా, ఇతరులకు ఉచిత ప్రవేశాలు కల్పిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. నిజంగా ఉచిత ప్రవేశాలుఎవరికి,ఏ ప్రాతిపదికన కల్పిస్తున్నారన్నది నిర్వాహకులు స్పష్టం చేయాల్సి ఉంది.

**పట్టించుకోని అధికారులు?** టికెట్ల ధరల నిర్ణయం, ప్రవేశ నిబంధనలు, అనుమతులు, ప్రజలకు అందుతున్న సౌకర్యాలపై సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేస్తున్నారా? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ప్రజల నుంచి ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో అధికారులు వాస్తవాలను పరిశీలించి స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.

**ఓ ఉద్యోగి కోసం గంటల తరబడి ఎదురుచూపులు!** కలెక్టర్ కార్యాలయానికి చెందిన ఓ ఉద్యోగి కోసం సాయంత్రం 7.30 గంటలకు జరగాల్సిన షోకు సంబంధించి, ఓ వీఆర్వో సాయంత్రం 5 గంటల నుంచే ఎదురు చూశారనేసమాచారంచర్చనీయాంశంగా మారింది. ఒక ఉద్యోగి కోసం వీఆర్వో అంతసేపు వేచి ఉండాల్సిన పరిస్థితి ఎందుకొచ్చింది? ఇది అధికారిక విధుల్లో భాగమా? లేక వ్యక్తిగత పనిమీద వెళ్లారా? అన్న అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది.

**సామాన్యులకే నిబంధనలా?**

వినోదం కోసం నిర్వహించేఇంద్రజాలప్రదర్శనలో సామాన్య ప్రేక్షకు లకు ఇబ్బందులుఎదురు కాకుండా చూడాల్సిన బాధ్యత నిర్వాహకులపై ఉంది. టికెట్ల ధరలు, ఉచిత ప్రవేశాలపై పారదర్శకత పాటించడంతో పాటు, నిబంధనల అమలును సంబంధిత అధికారులు పరిశీలించాలి.



## ఓబుళపతి మృతదేహానికి బలపనూరు అశోక్ నివాళులు



శింగనమల అక్టోబర్ 12 మనం న్యూస్: మండల పరిధిలోని చిన్న జలాలపురం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ భర్త మొండిపోగుల ఓబుళపతి ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న బలపనూరు అశోక్ గ్రామానికి చేరుకుని ఓబుళపతి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



**ఓబుళపతికి నివాళులర్పించిన టీడీపీ నాయకులు**

మాజీ ఎంపీటీసీ భర్త మొండిపోగుల ఓబుళపతి మృతి చెందిన విషయం తెలుసుకున్న పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు ఆయన మృతదేహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల పార్టీ కన్వీనర్ గోరంట్ల మారుతి నాయుడు, సింగిల్ విండో చైర్మన్ గుర్రం లక్ష్మీనారాయణ , మాజీ మండల పార్టీ కన్వీనర్ రాఘవరెడ్డి, మాసుల చంద్రమోహన్, మాజీ ఎంపీటీసీ కుల్లాయప్ప, రవిశంకర్, కొయ్యగూర పెద్దన్న, బండి పరశురాం, మొండిపోగుల ఎర్రిస్వామి, జింకల వెంకటరమణ, ఏకిల రామాంజనేయులు తదితరులు ఓబుళపతి భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఓబుళపతి మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. పార్టీ అభివృద్ధికి, స్థానికంగా పార్టీ బలోపేతానికి ఆయన అందించిన సేవలను స్మరించుకున్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



ఓబుళపతి కుటుంబానికి రూ.10వేలు సాయం : మార్కెట్ యార్డ్ చైర్మన్ దండు శ్రీనివాసులు

జలాలపురం గ్రామం టీడీపీ మాజీ ఎంపీటీసీ మొండిపోగుల ఓబుళపతి భౌతిక కాయనికి నివాళులు అర్పించి, పది వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన శింగనమల నియోజకవర్గ మార్కెట్ యార్డ్ చైర్మన్ దండు శ్రీనివాసులు. ఈ కార్యక్రమం లో టీడీపీ సీనియర్ నాయకులు దాసరి గంగాధర్, టీడీపీ అధికార ప్రతినిధి అనిల్ కుమార్ యాదవ్, చిన్న జలాల పురం శంకర్, శింగనమల నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు బెస్త నారాయణ స్వామి, క్లస్టర్ బండి పరశురామ్, ఆకులేడు మాజీ ఎంపీటీసీ మల్లికార్జున,గుమ్మేపల్లి రంగస్వామి,చిన్నజాలల పురం సుధాకర్,సావిత్రమ్మ, తండా డీలర్ శీనా, గోపాల్నాయక్, చంద్ర నాయక్, రామాంజి నాయక్,నరసాపురం నవీన్ కుమార్ కల్లుమాడి సురేష్ ప్రసాద్, చలపతి, నారాయణ స్వామి టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానవ హక్కుల సమాఖ్య రాయలసీమ జోన్ కార్యదర్శిగా డీప నాగరాజు



- మహిళా విభాగం రాయలసీమ జోన్ కార్యదర్శిగా శ్రీలక్ష్మికి బాధ్యతలు
- హిందూపురంలో అధికారిక ఎంపిక పత్రాల అందజేత

గోరంట్ల అక్టోబర్ 12, మనం న్యూస్: మానవ హక్కుల పరిరక్షణ, ప్రజలకు న్యాయం అందించే దిశగా పనిచేస్తూ సమాజ సేవలో కీలక పాత్ర పోషించాలనే లక్ష్యంతో మానవ హక్కుల సమాఖ్య నూతన బాధ్యతలను అప్పగించింది. ఇందులో భాగంగా రాయలసీమ జోన్ కార్యదర్శిగా గోరంట్ల పట్టణానికి చెందినడీప నాగరాజును, మహిళా విభాగం రాయలసీమ జోన్ కార్యదర్శిగా శ్రీలక్ష్మిని అధికారికంగా ఎంపిక చేసి, సోమవారం నియామక పత్రాలను అందజేశారు. హిందూపురంలోని బాలాజీ జూనియర్ కళాశాలలో సోమవారం ఉదయం నిర్వహించిన మానవ హక్కుల సమాఖ్య కార్యవర్గ సమావేశం జరిగింది. సమాఖ్య గౌరవ అధ్యక్షులు వీరభద్రం, రాష్ట్ర అధ్యక్షులు రమేష్, రాష్ట్ర కార్యదర్శి రఫీక్, రాయలసీమ జోనల్ కార్యనిర్వాహక కార్యదర్శి భక్తవత్సలం, గోరంట్ల మండల అధ్యక్షులు గణేష్ తదితరుల సహకారంతో ఈ నియామకాలు చేపట్టారు. తనపై నమ్మకంతో రాయలసీమ జోన్ కార్యదర్శి బాధ్యతలు అప్పగించిన సమాఖ్య నాయకత్వానికి, సభ్యులందరికీ డీప నాగరాజు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను నిజాయితీగా, నిబద్ధతతో నిర్వహిస్తూ మానవ హక్కుల పరిరక్షణకు, బాధితులకు న్యాయం చేకూర్చేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. నూతన బాధ్యతలు స్వీకరించిన నాగరాజు, శ్రీలక్ష్మికి పలువురు అభినందనలు తెలిపారు.

## గ్రంథాలయ నిర్వహణపై జిల్లా కార్యదర్శి ఆకస్మిక తనిఖీ

- రికార్డులన్నీ సక్రమం.. సెస్ వసూళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచన

గోరంట్ల, అక్టోబర్ 12, మనం న్యూస్ : గ్రంథాలయాల నిర్వహణ, ఆదాయ వనరులపై పర్యవేక్షణలో భాగంగా ఉమ్మడి అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి జె. శివప్రసాద్ సోమవారం గోరంట్ల గ్రంథాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న పలు రికార్డులను పరిశీలించి, వాటి నిర్వహణ తీరును సమీక్షించారు. పరిశీలనలో రికార్డులన్నీ సక్రమంగా ఉన్నట్లు గుర్తించారు. గ్రంథాలయాల నిర్వహణకు అవసరమైన ఆదాయాన్ని సమకూర్చడంలో గ్రంథాలయ సెస్ వసూళ్లు కీలకమని పేర్కొంటూ, వసూళ్లను మెరుగుపరిచేందుకు ప్రత్యేక శ్రద్ధతో కృషి చేయాలని గ్రంథాలయ అధికారికి సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.



# ప్రజా అర్జీల పరిష్కారంలో జాప్యం వద్దు : జేసీ

- ప్రతి వినతినీ బాధ్యతగా పరిశీలించాలి.. గడువులోగా పరిష్కారం చూపాలి
- ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 296 అర్జీలు.. అధికారులకు జాయింట్ కలెక్టర్ ఆదేశాలు



పుట్టపర్తి, అక్టోబర్ 12, మనం న్యూస్: ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, వివిధ సమస్యలపై ప్రజలు సమర్పించే ప్రతి అర్జీని బాధ్యతాయుతంగా పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కారం చూపాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్ ఆదేశించారు. అర్జీదారులను కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా, వారికి సకాలంలో న్యాయం జరిగేలా అధికారులు చొరవ తీసుకోవాలని సూచించారు. పుట్టపర్తి రైల్వే స్టేషన్ సమీపంలోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి జాయింట్ కలెక్టర్ వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హత మేరకు పరిష్కరించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు, సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. సమస్యల పరిష్కారంలో జాప్యం జరగకుండా ప్రతి అర్జీపై ప్రత్యేక దృష్టి సారించాలని, తీసుకున్న చర్యలతో ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ వేదికకు మొత్తం 296 అర్జీలు అందగా, వాటిని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవడం తో పాటు పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులకు జాయింట్ కలెక్టర్ పంపించారు.ఈ కార్యక్రమం లో జిల్లా రెవెన్యూ అధికారి కొండయ్య, పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ, ఎస్డీసీ విజయకుమారి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు తక్షణ ఊరట

- వినతులపై వెంటనే స్పందన..
- ఆరుగురికి సహాయ ఉపకరణాలు అందించిన జేసీ
- మానవత్వం చాటిన మౌర్య భరద్వాజ్..



పుట్టపర్తి, అక్టోబర్ 12, మనం న్యూస్: ప్రజా సమస్యల పరిష్కారంలో తక్షణ స్పందన బాధితులకు కొండంత భరోసానిస్తుంది. తమ అవసరాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన దివ్యాంగులకు శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ వెంటనే అండగా నిలిచారు. పుట్టపర్తిలోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో దివ్యాంగులు తమకు అవసరమైన సహాయ ఉపకరణాల కోసం వినతులు సమర్పించారు. ట్రైసైకిళ్లు, వినికిడి యంత్రాలు కావాలని కోరడంతో స్పందించిన జాయింట్ కలెక్టర్ అక్కడికక్కడే వారికి ఉపకరణాలు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో నలుగురికి వినికిడి యంత్రాలు, ఇద్దరికి ట్రైసైకిళ్లు పంపిణీ చేశారు. వినికిడి యంత్రాలు పొందిన వారిలో గజ్జల కుంటపల్లికి చెందిన నాగరాజు, కొత్తచెరువు మండలం కమ్మలపల్లెకు చెందిన పాములపర్తి నరసింహులు, కదిరికి చెందిన శంకర లక్ష్మి నరసమ్మ, కే. చంద్రశేఖర్ ఉన్నారు. ట్రైసైకిళ్లు పొందిన వారిలో కదిరికి చెందిన ఎస్. షకీల్, కొత్తచెరువుకు చెందిన పి. నరసింహులు ఉన్నారు. అవసరమైన సహాయ ఉపకరణాలు అందడంతో లబ్ధిదారులకు ఊరట లభించింది.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో కేవలం వినతులు స్వీకరించడమే కాకుండా, అర్హులైన వారికి తక్షణ సాయం అందించడం ద్వారా అధికారులు ప్రజలకు మరింత చేరువ కావచ్చని ఈ కార్యక్రమం చాటిచెప్పింది. కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ప్రోగ్రామింగ్ అధికారి షఫియుల్లా, కార్యాలయ సహాయకులు గంగాద్రి తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల బెడదతో గోరంట్ల గజగజ... గోరంట్లలో వీధి కుక్కల స్వైరవిహారం

- ప్రమాదం జరిగేదాకా ఎదురుచూస్తారా?
- చిన్నారుల ప్రాణాలతో చెలగాటమా?
- వీధి కుక్కల బెడదపై చర్యలేవి?
- ప్రజలకు కుక్కల భయం.. అధికారులకు పట్టదా?
- చిన్నారులు, వృద్ధుల భద్రతపై పంచాయతీ అధికారులు దృష్టి సారించాలి



గోరంట్ల అక్టోబర్ 12 మనం న్యూస్: వీధుల్లో స్వేచ్ఛగా తిరగాల్సిన ప్రజలు.. అడుగు బయటపెట్టాలంటేనే భయపడాల్సిన పరిస్థితి! గోరంట్ల పట్టణంతో పాటు పంచాయతీ పరిధిలోని కసిరెడ్డిపల్లిలో వీధి కుక్కల సంచారం పెరుగుతుండటంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. రహదారులు, వీధులు, జనావాసాల వద్ద గుంపులుగా తిరుగుతున్న కుక్కలతో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని స్థానికులు బెంబేలెత్తుతున్నారు. ముఖ్యంగా పాఠశాలలకు వెళ్లే చిన్నారులు, ఒంటరిగా బయటకు వెళ్లే వృద్ధులు, ఉదయం వేళల్లో పనులపై వెళ్లేవారు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. రాత్రి వేళల్లో కుక్కల సంచారం మరింత ఇబ్బందికరంగా మారుతోందని స్థానికులు వాపోతున్నారు. వీధి కుక్కల సమస్య నిన్నమొన్నటిది కాదు.. ప్రజల భద్రతకు సంబంధించిన కీలకమైన సమస్య. కుక్కల బెడదతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోతే పరిస్థితి మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా చిన్నారులు ఆడుకునే ప్రాంతాలు, జనసంచారం ఎక్కువగా ఉండే వీధులు, పాఠశాలలకు వెళ్లే దారులపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని కోరుతున్నారు. ఎవరైనా కుక్కకాటుకు గురైన తర్వాత హడావుడి పడటం కంటే, ముందుగానే నివారణ చర్యలు చేపట్టడం మేలని అభిప్రాయపడుతున్నారు. ప్రజల భద్రత పంచాయతీ బాధ్యత కాదా? అనే ప్రశ్న ఇప్పుడు గోరంట్లలో వినిపిస్తోంది. వీధి కుక్కల సంఖ్యను అంచనా వేసి, వాటి నియంత్రణకు నిబంధనలకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. కుక్కలకు సంబంధించిన సమస్యను తాత్కాలికంగా పక్కనపెట్టకుండా, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని శాశ్వత పరిష్కారానికి ప్రణాళిక రూపొందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజలకు భద్రత కల్పించాల్సిన అధికారులు ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కాకుండా, ముందుగానే మేల్కొనాలని స్థానికులు సూచిస్తున్నారు. చిన్నారులు, వృద్ధులు భయం లేకుండా వీధుల్లో తిరిగే పరిస్థితి కల్పించడం పంచాయతీ పాలకుల ప్రాధాన్యంగా మారాలి. గోరంట్ల పట్టణంతో పాటు కసిరెడ్డిపల్లిలోనూ వీధి కుక్కల బెడదను నియంత్రించేందుకు అధికారులు ఇప్పటికైనా క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి, తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**కుక్క కాటు విషయంలో నిర్లక్ష్యం వద్దు:** వీధి కుక్క కరిస్తే గాయాన్ని సబ్బు, ప్రవహించే నీటితో కనీసం 15 నిమిషాలు శుభ్రం చేసి, వెంటనే ఆసుపత్రికి వెళ్లాలి. వైద్యుల సూచన మేరకు రేబిస్ నిరోధక టీకాలు, అవసరమైన చికిత్స తీసుకోవాలి.

## ఐదు మద్యం దుకాణాలకు రీ-నోటిఫికేషన్



గుత్తి, అక్టోబర్ 12 ( మనం న్యూస్ ): ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ గుత్తి పరిధిలోని ఐదు మద్యం దుకాణాలకు రీ–నోటిఫికేషన్ జారీ చేస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ ఉమాదేవి తెలిపారు.గుత్తి గ్రామీణ పరిధిలోని 62, 63 నంబర్ల దుకాణాలతో పాటు పామిడిలోని 66, పెద్దవడుగూరులోని 72, 73 నంబర్ల దుకాణాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఆసక్తి గల దరఖాస్తుదారులు ఈ నెల 19వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని, ఈ నెల 21వ తేదీన లాటరీ విధానం ద్వారా దుకాణాలను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.మరిన్ని వివరాల కోసం గుత్తిలోని స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌ను సంప్రదించాలని ఎక్సైజ్ సీఐ ఉమాదేవి సూచించారు.

# కూర్మావతారంలో భక్తులకు దర్శనం ఇచ్చిన నవనారసింహుడు

- శ్రీవారిని దర్శించుకోవడానికి తరలివచ్చిన బక్తాదులు
- ప్రత్యేక అలంకరణలో కదిరి నరసింహస్వామి దేవాలయం





**కదిరి, అక్టోబర్12మనంన్యూస్:** దశరా శరన్నవరాత్రి ఉత్సవములలో భాగంగా సోమవారము శ్రీ కూర్మావతారము లో అలంకరములో భక్తులకు దర్శనము ఇస్తున్నా ఖాద్రీ నరసింహస్వామి. కూర్మావతారము విశిష్టిత మహావిష్ణువు దశావతారల్లో నేరుగా రాక్షస సంహారం లక్ష్యంగా గోచరించకపోయినా, విశిష్ట ప్రయోజనాన్ని ఉద్దేశించినది కూర్మావతారం. పూర్వము దేవతలు దూర్వాసమహర్షి శాపముతో బానవులచే జయించబడి రాజ్యాన్ని పోగొట్టుకొని అసురుల వేధింపులకు తాళలేక అమృతోత్పాదన యాత్నాన్ని సూచించాడు. పాలసముద్రంలో సర్వత్నణాలు, లతలు, ఔషధాలు వేసి మందర పర్వతాన్ని కవ్వంగా చేసి, వాసుకి మహాసర్పాన్ని తరితాడుగా చేసి మధిస్తే సకల శుభాలు ప్రాప్తిస్తాయని, అమృతం లభిస్తుందని పలికాడు. ఆమేరకు ఇంద్రుడు దానవులను కూడా సాగర మథనానికి అంగీకరింపజేశాడు. దేవదానవులు మందరాన్ని కవ్యంగా తెచ్చి వాసుకిని తాడుగా చేసుకున్నారు. పాముకు విషం తలభాగంలో ఉంటుంది. అది మృత్యు స్వరూపం. రాక్షసులు తామసులు, తమస్సు పాపభూయిష్టం. దాన్ని అణిచివేస్తే తప్ప లోకంలోనైనా, మనసులోనైనా ప్రకాశం కలగదు. అందుచేత శ్రీవారి రాక్షసుల్ని మృత్యస్వరూపమైన వాసుకి ముఖంవద్ద నిలిపాడు. మథనంలో - బరువుగా వుండి కింద ఆధారం లేకపోవడంతో పర్వతం సముద్రములో ముగినిపోయింది. అప్పటి శ్రీవారి లీల కూర్మావతారం, బ్రహ్మండాన్ని తలపించే పరిమాణంలో సుందర కూర్మరూపంలో



మహావిష్ణువు అవతరించాడు. పాలసముద్రంలో మునిగిపోయిన మందర పర్వతాన్ని పైకెత్తి తన కర్పరం పై నిలిపాడు. క్షీరసాగర మథనంలో చిట్టిచివరగా లభించిన అమృతకలశాన్ని విష్ణువు మోహినిరూపం దాల్చి రాక్షసుల్ని సమోహితుల్ని చేసి దేవతలకు అమృతం ప్రసాదించాడు. అమృతము లబించకపోవడము తో రాక్షసులు దేవతలచే ఓడిపోతారు. దేవతలకు తిరిగి స్వర్గాధిపత్యము లభిస్తుంది. ఇది కూర్మావతర కథగా ప్రసిద్ధికెక్కినది. శ్రీవారి జంబూద్వీపంలో కూర్మరూపుడై, విశ్వరూపుడై ప్రకాశిస్తూ ఉంటాడని బ్రహ్మపురాణం చెబుతోంది. ఆ కూర్మానికి వెన్నులో మేష, వృషభ రాశులులి తలలో మిథున, కర్కాటకాలు, ఆగ్నేయంలో సింహరాశి, దక్షణి ఉదర భాగండులో కన్య, తులలు, నైరుతిలో వృశ్చికం, తోకపై ధనుస్సు, వాయవ్యాన మకరం, ఎడమ వైపు కుంభం, ఈశాన్యంలో మీనరాశి ఆక్రిమించుకొని ఉంటాయంటారు, దాన్నే కాలానికి ప్రతీకగా చెబుతారు. జలంలో నివసించే కూర్మం తనకు గమన సంకల్పం కలిగినప్పుడు కరచరణాలు కదలిస్తుంది, సంకల్పరహితంగా ఉన్నప్పుడు నీట్లో స్తంభించి ఉంటుంది, అవసరం లేనప్పుడు ఇంద్రియాలను విషయ సుఖాలనుంచి మరల్చగలగడమనే స్థితప్రజ్ఞకు, బహిర్ముఖ ప్రవృత్తి నిలుపుచేసుకొని అంతర్ముఖ ప్రవృత్తిలోనికి వెళ్ళగలిగే చిత్తవృత్తికి కూర్మం ప్రతీక. అనంతమైన పొడవు వెడల్పులు దేవాం అనాదిగా అనంతంగా వుండే వస్తువుకై ఉంటాయి తప్ప జనన నాశనాలు కలిగిన వాటికి సంభవించదు. అనంతమైన దేవాంతో జలమంతా నిండి క్రీడిస్తున్నట్లు సర్వాధిష్ఠాన, చైతన్యత్మ స్వరూప నారాయణుడు జీవకోటి అంతటా నిండి ఉండి క్రీడిస్తున్నాడు. క్నుక కూర్మం సర్వాధిష్ఠాన భగవత్ స్వరూపం.

# గాయత్రీ దేవి అలంకరణలో రేణుక ఎల్లమ్మ.. మారెమ్మ తల్లుల దివ్యదర్శనం

- శరన్నవరాత్రుల వేళ ఆలయాల్లో భక్తిపారవశ్యం..
- ప్రత్యేక పూజలు, గోపూజ, అన్నదానంతో ఆధ్యాత్మిక వైభవం





**గోరంట్ల, అక్టోబర్ 12, మనం న్యూస్:** శక్తి స్వరూపిణి జగన్మాత ఆరాధనతో ఆలయాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంటున్నాయి. శరన్నవరాత్రుల పవిత్ర వేళ అమ్మవారిని వివిధ రూపాల్లో దర్శించుకుంటూ భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోతున్నారు. అమ్మవారి దివ్యమంగళ రూపాలు.. మంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలు.. భక్తుల నోట మార్మోగుతున్న అమ్మవారి నామస్మరణతో పల్లెల్లో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరుస్తోంది. గోరంట్ల పట్టణంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంతో పాటు మండలంలోని గుమ్మయ్యగారిపల్లిలో వెలసిన శ్రీ మారెమ్మ దేవాలయంలో సోమవారం శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా రెండు ఆలయాల్లోనూ అమ్మవార్లు శ్రీ గాయత్రీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. వివిధ పుష్పాలతో సుందరంగా అలంకరించిన అమ్మవార్ల దివ్యరూపాలను దర్శించుకునేందుకు భక్తులు ఆలయాలకు తరలివచ్చారు. ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. గుమ్మయ్యగారిపల్లిలోని శ్రీ మారెమ్మ దేవాలయంలో శ్రీ మారెమ్మ దేవి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ బి. దేవిరాజు స్వామి, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అభిషేకా లు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గోపూజతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. భక్తులు అన్నదానంలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. గోరంట్లలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలోనూ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, భక్తులు భక్తిప్రపత్తులతో అమ్మవారిని దర్శించుకుని కృపాకటాక్షాలు కలగాలని ప్రార్థించారు. జ్ఞానానికి, పవిత్రతకు, ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రతీకగా పూజలందుకునే గాయత్రీ దేవి అలంకరణలో అమ్మవార్లను దర్శించుకున్న భక్తులు సకల శుభాలు కలగాలని వేడుకున్నారు. పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రతి ఇంటా సుఖశాంతులు వెల్లివిరియాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. అమ్మవారి దివ్యదర్శనం, ప్రత్యేక పూజలు, సేవా కార్యక్రమాలతో నవరాత్రి వేడుకలు ఆధ్యాత్మిక వైభవాన్ని సంతరించుకున్నాయి.

# గాయిత్రి దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనం



**కుందుర్పి, అక్టోబరు 12 మనం న్యూస్ :.** ఆలయాలులో సుందరంగా కొలువుదీరిన కుందుర్పమ్మ, కనకదుర్గమ్మ కన్యకా పరమేశ్వరిలు గాయిత్రి దేవి ఆరెంజి చీర కట్టుతో అలంకారంలో భక్తులకు దర్శనం బాగ్యం కల్పించారు.. మండల కేంద్రమైన కుందుర్పిలోని కుందుర్పమ్మ కనకదుర్గమ్మ, కన్యకా పరమేశ్వరి ఆలయాలలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం రెండో రోజు ఘనంగా కొనసాగాయ్యాయి. ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో విశేష పూజలు, శాస్త్రోక్తంగా అభిషేకాలు నిర్వహించారు. తొలత అమ్మవారిని వివిధ రకాల పూలమాలలతో శోభయ మానంగా అలంకరించారు. అర్చకులు ఆధ్వర్యంలో విశేష పూజలు చేపట్టారు. ఆర్యవైశ్య వాసవి కన్యకా పరమేశ్వర ఆలయంలో ఏపీ ఆర్యవైశ్య వాసవి సేవా ధళ్ రాష్ట్ర డైరెక్టర్ ,జి ,గోవింద్ రాజులు కుటుంబ సభ్యులచే పూజా కార్యక్రమం చేపట్టారు. తొలత శివుడికి, అభిషేకం వాసవి మాతకు, అభిషేకం పంచామృతం, ప్రత్యేక పూజలు, మహా మంగళహారతి, కుంకుమార్చన, పల్లకి సేవ తదితర కార్యక్రమాలను ఘనంగా చేపట్టారు. ఈ నేపధ్యంలో ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త వెలుగులు నిండాలని, దేవి నవరాత్రులు భక్తి, శక్తి, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలవాలని భక్తులు అమ్మవారిని శరణు వేడుకున్నారు. తొమ్మిది రోజుల పాటు అమ్మవారి దివ్య విగ్రహాన్ని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు, భక్తి కార్యక్రమాలను అత్యంత ఘనంగా నిర్వహించ నున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపింది.

# సంతాప కార్యక్రమంలో పాల్గొన్న ఏఐబీఎస్ నాయకులు



**తనకల్లు, అక్టోబర్ 12మనంన్యూస్:** మండలానికి చెందిన బుక్యా జనార్ధన్ నాయక్ తండ్రి మరణించడంతో, వారి మరణానంతరం 11వ రోజు నిర్వహించిన కర్మకాండ కార్యక్రమానికి ఏఐబీఎస్ జనరల్ సెక్రటరీ చక్రి నాయక్ జిల్లా అధ్యక్షులు రవి నాయక్ హాజరై, జనార్ధన్ నాయక్ కుటుంబ సభ్యులను సోమవారం పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తనకల్లు మండల ఏఐబీఎస్ నాయకులు ఉత్తన్న నాయక్, రామ్మూర్తి నాయక్ గాయత్రి, కుమార్ నాయక్ తదితరులు పాల్గొని, మృతునికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ కష్ట సమయంలో ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాము.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు

- రూరల్ సీఐ జి నిరంజన్ రెడ్డి



**కదిరి అర్బన్ అక్టోబర్ 12 మనం న్యూస్:** కదిరి రూరల్ మండల పరిధిలో జరగబోయే గ్రామపంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల సందర్భంగా కదిరి రూరల్ అప్గ్రేడ్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జి. నిరంజన రెడ్డి సోమవారం రూరల్ పరిధిలోని కుమ్మరవాండ్లపల్లి గ్రామంలో పర్యటించి, గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా, ఎలాంటి గొడవలు, ఘర్షణలకు పాల్పడకుండా ప్రశాంతంగా ఉండాలని, ఎన్నికల నియమ నిబంధనలు పాటిస్తూ ఎన్నికలు సజావుగా జరిగేందుకు పోలీసులకు సహకరించాలని ప్రజలకు సూచించారు. ఎన్నికలలో ప్రజలు శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ నిరంజన్ రెడ్డి తో పాటు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఒంగోలు మహాధర్నాకు అడ్డుకున్న పోలీసు అధికారులపై ప్రజావాణిలో ఫిర్యాదు

**అమడగూరు అక్టోబరు 12 మనంన్యూస్:** మండల మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మహాజన ట పార్టీ మండల అధ్యక్షులు యనమల గంగులప్ప ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్లో నినాదాలు చేస్తూ నిరసనలు ధర్నాలు చేసి మండలం తహసిల్దార్ కార్యాలయలో మండల ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మండల డిప్యూటీ తాసిల్దార్ నందినికి ఎమ్మార్పీఎస్ మహాజన సోషలిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. 12న మందకృష్ణ ఆదేశాల మేరకు ఒంగోలు శ్రీ చైతన్య నవోదయ యాజమాన్యం పై తౌశిక్ మౌలాభి మృతికి కారుకులైన శ్రీ చైతన్య నవోదయ స్కూల్ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకొని చలో ఒంగోలు జిల్లా కలెక్టర్ మహా ధర్నా మందాకృష్ణ మాదిగ పిలుపుమేరకు సోమవారం 11రాత్రి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా మాజీ అధ్యక్షులు పలక ఆంజనేయులు కదిరి టౌన్ ధర్మవరం ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ శివయ్య. జిల్లాలోని ధర్మవరం.పుట్టపర్తి హిందూపురం నియోజకవర్గల మండల మండల నాయకులు చలో ఒంగోలుకు శాంతియుతంగా వెళుతున్న క్రమంలో పోలీస్ పై అధికారుల ఆదేశాలు ప్రకారమే చలో ఒంగోల్ మహా ధర్నాకు వెళ్లకూడదని ఆదేశాలతో జారీ చేయడంతో, కొంతమందితో ఫోన్లు బెదిరింపులు చేశారు. చలో ఒంగోలు మహాధర్నా శాంతియుతంగా చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులను అడ్డుకోవడం చోచినీయమని ఇలాంటి ఘటనలో పునర్వతం కాకుండా శాంతియుతంగా చేసే కార్యక్రమాల్లో యధా విధంగా కొనసాగించాలని లేనిపక్షంలో ఎమ్మార్పీఎస్ మహాజన సోషలిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని తెలిపారు జిల్లా ఎమ్మార్పీఎస్ సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు ధార శేఖర్ మండల మహాజన సోషలిస్ట్ పార్టీ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల అధ్యక్షులు యనమల గంగులప్ప మండల ఉపాధ్యక్షులు పేట సురేష్ మండల మాల మహానాడు ఉపాధ్యక్షులు సలాది చలపతి గువ్వలపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు మహాజన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి గూడా అమరేంద్ర.సోషలిస్ట్ పార్టీ సురేంద్ర చిన్నగానపల్లి నరసింహులు మండలంలోని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పిగ్రామ కమిటీలు అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# గౌడ్ కుటుంబం చైర్మన్ టికెట్ అవకాశాన్ని చేజార్చుకోదా!

**గుంతకల్లు, అక్టోబర్ 12 మనంన్యూస్ :** మున్సిపల్ చైర్మన్ పదవి బీసీ మహిళకు కేటాయించినట్లు వస్తున్న నేపథ్యంలో గౌడ్ కుటుంబం ఈ అవకాశాన్ని చేర్చాచుకోదేమో అన్న సందేహం పట్టణ ప్రజల్లో నెలకొని ఉంది. ఎందుకంటే గత శాసనసభ ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్ తెలుగుదేశం పార్టీ టికెట్ ని ఆశించారు అయితే అధిష్టానం గుమ్మనూరుజయరాంకు కేటాయించిన విషయం తెలిసిందే. అయితే అప్పట్లో పార్టీ అధిష్టానం ఎమ్మెల్సీ పదవి కట్టబెడతామని జితేంద్ర గౌడ్ బుజ్జగించిన విషయం తెలిసిందే ఎమ్మెల్సీ పదవి కూడా దక్కకపోవడంతో రాజకీయంగా ఎంతో బలంగా ఉన్న గౌడ్ కుటుంబం ఈ మున్సిపల్ చైర్మన్ బీసీ మహిళ రావడంతో ఎలాగైనా అధిష్టానం ను ఒప్పించి తమ కుటుంబానికి చెందేటట్లుగా వారు ప్రయత్నాలు ముమ్మారం చేశారని విశ్వసనీయ సమాచారం. రేపు మా పో పార్టీ అధినాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను కలిసే అవకాశం కూడా ఉందన్న ప్రచారం జరుగుతుంది. ఎలాగైనా ఈ సీటు తమ కుటుంబ సభ్యులకే కేటాయించుకోవాలని వారు బలంగా నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే పట్టణం అంతా ఈ విషయంపై ప్రజలు చర్చించుకుంటున్నారు. ఎందుకంటే గౌడ్ కుటుంబంలో ముగ్గురు ఎమ్మెల్యేలుగా పనిచేసిన చరిత్ర ఉంది. ఈ నేపథ్యంలోనే తమ రాజకీయ భవిష్యత్తుకు తిరిగి పునాది వేసే అవకాశం ఈ మున్సిపల్ ఎన్నికల ద్వారా వచ్చిందన్న ఎలాగైనా ఈ అవకాశాన్ని చేజార్చుకోకుండా ముందుకు పోవాలనుకున్నారని చర్చ.

# వైసీపీ నుంచి టీడీపీలోకి 50 కుటుంబాలు చేరిక

**- వచ్చినవారికి సాధారంగా ఆహ్వానం పలికిన ఎమ్మెల్యే**

**కదిరి,అక్టోబర్12మనంన్యూస్::-**కదిరి మున్సిపాలిటీ పరిధిలోని నిజాం వలి కాలనీ నూతన





16వ వార్డుకు చెందిన సుమారు 50 వైసీపీ కుటుంబాలు ఆ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయి. కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ సమక్షంలో మిలిటరీ ఆంజనేయులు సోమవారం మరియు ఆయన అనుచరులు టీడీపీ కండువాలు కప్పుకుని పార్టీలో చేరారు. ఎమ్మెల్యేకి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. స్థానిక వార్డు నాయకులు ఈ. ఇనాయతుల్లా, మహబూబ్ భాష, టోపీ సాబ్ ఆధ్వర్యంలో ఈ చేరికల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత గౌరవం, గుర్తింపు కల్పిస్తామని, నిజాం వలి కాలనీ అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, కదిరి నియోజకవర్గ అభివృద్ధికి అందరినీ కలుపుకొని ముందుకు సాగుతామని పేర్కొన్నారు. టీడీపీలో చేరిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక స్వాగతం. ప్రజాసేవే లక్ష్యంగా అందరం కలిసి పనిచేద్దాం.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, మాజీ కౌన్సిలర్లు రంగారెడ్డి, ఇలాహి, బాబ్జాన్, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి తండాలో ఎక్సైజ్ అధికారుల దాడులు.. 4 లీటర్ల నాటుసారా స్వాధీనం

**గుత్తి , అక్టోబర్ 12( మనం న్యూస్ ):** యాడికి మండలంలోని కొత్తపల్లి తండా గ్రామంలో సోమవారం ఎక్సైజ్ అధికారులు నాటుసారా విక్రయాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 4 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. గుత్తి ఎక్సైజ్ సీఐ ఉమాదేవి, ఎస్ఐ పల్లా గోపాల్ ఆధ్వర్యంలో ఎక్సైజ్ సిబ్బంది, ఈఎస్‌టీఎఫ్ బృందం, ఉరవకొండ బీఎంపీపీ సిబ్బంది సంయుక్తంగా ఈ దాడుల్లో పాల్గొన్నారు. అధికారులు ప్రభుత్వ



వాహనాల్లో వస్తుండటాన్ని గమనించిన భూక్యా చందు నాయక్, తండ్రి జమ్ల నాయక్, అక్కడి నుంచి పరారైనట్లు అధికారులు తెలిపారు. అనంతరం అతని ఇంటి వద్ద, పరిసర ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించగా 4 లీటర్ల నాటుసారా లభించడంతో స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.ఈ దాడుల్లో సిబ్బంది సి. వెంకటనారాయణ, కే. వెంకటేశు, ఎం. ఉమామహేశ్వరి, ఈఎస్‌టీఎఫ్ బృందానికి చెందిన మురళి తదితరులు పాల్గొన్నారు.

**నాటుసారా విక్రయిస్తే కఠిన చర్యలు:** గుత్తి, పామిడి, పెద్దవడుగూరు, యాడికి మండలాల పరిధిలో ఎవరైనా నాటుసారా తయారు చేసినా, విక్రయించినా వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని గుత్తి ఎక్సైజ్ సీఐ ఉమాదేవి హెచ్చరించారు. నాటుసారా అక్రమ రవాణా, విక్రయాలపై నిరంతరం నిఘా కొనసాగిస్తామని ఆమె తెలిపారు.

# రైతు సంక్షేమానికి జాతీయ గుర్తింపు!

**-రూ.4,992 కోట్ల రుణాల పంపిణీతో శ్రీ సత్యసాయి జిల్లా ఘనత**
**-కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ చేతుల మీదుగా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్‌కు పురస్కారం**



**పుట్టపర్తి, అక్టోబర్ 12, మనం న్యూస్:** రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తూ వ్యవసాయ రంగ అభివృద్ధికి చేసిన కృషికి శ్రీ సత్యసాయి జిల్లాకు జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపు లభించింది. రైతులకు సకాలంలో బ్యాంకు రుణాలు అందించడం, వ్యవసాయాన్ని ప్రోత్సహించడం వంటి అంశాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ ప్రతిష్టాత్మక జాతీయ పురస్కారాన్ని అందుకున్నారు. న్యూఢిల్లీలోని జాతీయ వ్యవసాయ విజ్ఞాన సముదాయం ప్రాంగణంలో సోమవారం నిర్వహించిన ప్రధానమంత్రి ధన్‌ధాన్య కృషి యోజన జాతీయ స్థాయి పురస్కార ప్రదానోత్సవంలో కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును స్వీకరించారు. జిల్లాలో వ్యవసాయ రంగానికి ఆర్థిక చేయూత అందించడంలో భాగంగా మొత్తం 3,69,970 మంది రైతులకు రూ.4,992 కోట్ల మేర రుణాలు పంపిణీ చేసినట్లు అధికారులు వెల్లడించారు. సకాలంలో రుణాలు అందడం ద్వారా రైతులకు పెట్టుబడి అవసరాలు తీర్చుకునే అవకాశం కలగడంతో పాటు, సాగు పనులను సమర్థంగా నిర్వహించేందుకు దోహదపడింది. రైతుల ఆర్థిక



పరిస్థితిని మెరుగుపరచడం, నాణ్యమైన పంటల సాగును ప్రోత్సహించడం, వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా చేపట్టిన చర్యలకు ఈ జాతీయ పురస్కారం గుర్తింపుగా నిలిచింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ, జాతీయ స్థాయిలో లభించిన ఈ పురస్కారం జిల్లా యంత్రాంగంపై మరింత బాధ్యతను పెంచిందన్నారు. జిల్లాలోని రైతులు పండించే పంటల్లో అధిక దిగుబడులు సాధించడంతో పాటు, వారి ఆర్థిక స్థితిగతులు మెరుగుపడేలా ప్రభుత్వం తరఫున అవసరమైన సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఆరుగాలం కష్టపడి పంటలు పండిస్తూ జిల్లా వ్యవసాయ రంగానికి వెన్నెముకగా నిలుస్తున్న ప్రతి రైతుకూ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రైతుల అభ్యున్నతే లక్ష్యంగా మరింత సమర్థంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. శ్రీ సత్యసాయి జిల్లా సాధించిన ఈ జాతీయ గుర్తింపు వ్యవసాయ రంగంలో చేపడుతున్న కార్యక్రమాలకు ప్రోత్సాహాన్నివ్వడంతో పాటు, రైతుల సంక్షేమం దిశగా మరిన్ని మెరుగైన ఫలితాలు సాధించేందుకు స్ఫూర్తిగా నిలవనుంది.





# నీటి కష్టాలకు తెర.. గ్రామానికి తాగునీటి కళ

**- ఎంపీ నిధులతో బోరు, మోటారు, పైపులైను పనులు పూర్తి**
**- రూ.7 లక్షలతో తాగునీటి వసతి.. ఎంపీ బీకే పార్థసారథికి గ్రామస్తుల కృతజ్ఞతలు**

**గోరంట్ల, అక్టోబర్ 12, మనం న్యూస్:** తాగునీటి కోసం ఎదురుచూపులు.. నీటి అవసరాల కోసం పడరాని పాట్లు.. ఇక ఆ కష్టాలకు చెక్ పడనుంది! ప్రజల కనీస అవసరమైన తాగునీటి సమస్య పరిష్కారమే లక్ష్యంగా ఎంపీ నిధులతో చేపట్టిన పనులు పూర్తికావడంతో గోరంట్ల మండలం కమ్మవారిపల్లి పంచాయతీ పరిధిలోని ఎముకల గుట్టపల్లి గ్రామానికి ఊరట లభించింది. తొలుత బోరు వేయగా సమృద్ధిగా నీరు పడటంతో, ఆ నీటిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి మోటారు, పంపుసెట్, పైపులైను ఏర్పాటుకు హిందూపురం పార్లమెంటు సభ్యుడు బీకే పార్థసారథి మరోసారి నిధులు మంజూరు చేశారు. మొత్తం రూ.7 లక్షల ఎంపీ నిధులతో చేపట్టిన పనులు పూర్తికావడంతో గ్రామంలో తాగునీటి వసతికి మార్గం సుగమమైంది.గ్రామంలో బోరు వేసినప్పటికీ, మోటారు, పైపులైను వంటి వసతులు లేకపోతే నీటిని ప్రజలకు అందించడం సాధ్యం కాదు. ఈ విషయాన్ని గుర్తించిన ఎంపీ పార్థసారథి అవసరమైన నిధులు కేటాయించడంతో పనులు కార్యరూపం దాల్చాయి. తాజాగా పనులన్నీ పూర్తికావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అత్యవసరమైన తాగునీటి వసతుల కల్పనకు నిధులు అందించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారు. త్వరలోనే ఎంపీ బీకే పార్థసారథి చేతుల మీదుగా ఈ నీటి వసతిని ప్రారంభించనున్నట్లు తెలుగుదేశం పార్టీ నాయకుడు మణిశేఖర్ రెడ్డి తెలిపారు. గ్రామ ప్రజలకు తాగునీటి సౌకర్యం అందుబాటులోకి రానుండటంతో స్థానికులు ఎదురుచూస్తున్నారు.

# ప్రభుత్వ రోడ్డుకు ప్రైవేటు కంచె!

**- ఎనిమిదేళ్లుగా ప్రజల వినియోగంలో ఉన్న సిమెంట్ రహదారికి అడ్డుకట్ట**
**- నార్సింపల్లిలో రాకపోకలకు ఇబ్బందులు**
**రాతి కూసాలు పాతి ఇనుప కంచె ఏర్పాటు**
**- తహసీల్దార్‌కు గ్రామస్తుల ఫిర్యాదు**

**గోరంట్ల, అక్టోబర్ 12, మనం న్యూస్:** ప్రభుత్వ నిధులతో నిర్మించిన సిమెంట్ రహదారి.. ఎనిమిదేళ్లుగా గ్రామ ప్రజల రాకపోకలకు ఆధారం.. రైతులు తమ పొలాలకు వెళ్లేందుకు దారి. ఇన్నాళ్లూ ఎలాంటి వివాదం లేకుండా వినియోగంలో ఉన్న ఆ రహదారిపై ఇప్పుడు కంచె వెలిసింది. స్థలం తనదంటూ ఓ వ్యక్తి రాతి కూసాలు పాతి, వాటికి ఇనుప తీగలు బిగించడంతో ప్రజల రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. దీంతో నివాస ప్రాంతాలకు వెళ్లేందుకు, వ్యవసాయ భూములకు చేరుకునేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటన గోరంట్ల మండలం నార్సింపల్లి పంచాయతీ కేంద్రంలో చోటుచేసుకుంది. గ్రామస్తుల వివరాల ప్రకారం.. గతంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో ప్రజల సౌకర్యార్థం లక్షలాది రూపాయల ప్రభుత్వ నిధులతో సిమెంట్ రహదారిని నిర్మించారు. అప్పటి నుంచి ఇప్పటివరకు గ్రామ ప్రజలు, రైతులు ఈ మార్గాన్ని వినియోగించుకుంటున్నారు. అయితే, రహదారి పక్కన ఉన్న పొలానికి చెందిన వ్యక్తి ఈ రహదారి వేసిన స్థలం తనదంటూ రెండు రోజుల క్రితం అడ్డంగా రాతి కూసాలు పాతి ఇనుప కంచె ఏర్పాటు చేసినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దీంతో ఎన్నో ఏళ్లుగా వినియోగంలో ఉన్న దారికి అడ్డంకులు ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ సమస్యపై సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. రహదారి స్థలంపై విచారణ జరిపి, ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా న్యాయం చేయాలని కోరారు. దీనిపై స్పందించిన తహసీల్దార్ మధు నాయక్ సమస్య పరిష్కారానికి సంబంధిత సర్వేయర్‌ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రఘురాం రెడ్డి, వాసుదేవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే అమిలినేని




**- ఆ కుంబానికి అండగా ఉంటామని హామీ**

**కుందుర్పి, అక్టోబర్ 12, మనంన్యూస్:** కళ్యాణదుర్గం నియోజకవర్గ పరిధిలోని కుందుర్పి మండలం తెనగల్లు గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త సల్మాన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం పాఠకులకు విదితమే.అయితే ఈ విషయం తెలుసుకున్న కళ్యాణదుర్గం ఎమ్మెల్యే, అమిలినేని, సురేంద్రబాబు వారు మానవతా హృదయాన్ని ఉదరతను మరోసారి చాటుకున్నారు. నేడు సోమవారం కళ్యాణదుర్గంలోని ప్రజా వేదిక కార్యక్రమంలో మృతుని భార్య షమీమ్ కు రూ. 25,000 ఆర్థిక సాయాన్ని స్వయంగా ఆయన చేతులు మిదుగా అందజేశారు . ఈ సందర్భంగా బాధిత కుటుంబాన్ని ఓదార్చి, ఆయన అన్ని విధాలా మికుటుంబంకు అండగా ఉంటానని ఎమ్మెల్యే ఈసందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాధితుల గోడు విందాం.. చట్ట ప్రకారం న్యాయం చేద్దాం

**-ఫిర్యాదులపై సమగ్ర విచారణకు ఎస్పీ ఆదేశాలు**
**-జిల్లా పోలీస్ కార్యాలయంలో 62 ఫిర్యాదుల స్వీకరణ**




**పుట్టపర్తి, అక్టోబర్ 12, మనం న్యూస్:** ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా, ప్రతి ఫిర్యాదుపై సమగ్ర విచారణ జరిపి చట్టబద్ధంగా బాధితులకు న్యాయం అందించాలని జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ పోలీసు అధికారులను ఆదేశించారు. సమస్యల పరిష్కారం కోసం పోలీసు శాఖను ఆశ్రయించే ప్రజలకు నమ్మకం కలిగించేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. శ్రీ సత్యసాయి జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో ఎస్పీ ప్రజల నుంచి 62 ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదులోని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత పోలీసు అధికారులతో విచారణ జరిపి వాస్తవాలను నిర్ధారించాలని సూచించారు. చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. భూతగాదాలు, కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, భార్యాభర్తల మధ్య వివాదాలు తదితర సమస్యలపై బాధితులు తమ గోడును ఎస్పీకి విన్నవించారు. ఆయా ఫిర్యాదులను పరిశీలించిన ఎస్పీ, సమస్యల పరిష్కారంలో జాప్యం జరగకుండా నిర్ణీత సమయంలో విచారణ పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ప్రజలు తమ సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకురావడానికి ఎలాంటి సంకోచం చెందాల్సిన అవసరం లేదని ఎస్పీ తెలిపారు. న్యాయబద్ధమైన ప్రతి ఫిర్యాదుపై పోలీసు శాఖ బాధ్యతాయుతంగా స్పందిస్తుందని, బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, ఫిర్యాదుల విషయంలో నిర్లక్ష్యం వహించకుండా నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ అంకిత సురానా, సీఐలు బొజ్జప్ప, లక్ష్మీకాంత్ రెడ్డి, న్యాయ సలహాదారు సాయినాథ్ రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కొలువు కలకు పుస్తకమే తొలిమెట్టు

**- గోరంట్ల గ్రంథాలయంలో పోటీ పరీక్షల నూతన పుస్తకాల ఆవిష్కరణ**
**- నిరుద్యోగ యువతకు అందుబాటులోకి గ్రూప్-1, గ్రూప్-2 అధ్యయన సామగ్రి**





**గోరంట్ల, అక్టోబర్ 12, మనంన్యూస్:** ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు గ్రంథాలయాలు దిక్సూచిగా నిలవాలని పలువురు ప్రముఖులు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన ఉద్యోగ నియామక సంవత్సర ప్రణాళికకు అనుగుణంగా పోటీ పరీక్షలకు ఉపయోగపడే నూతన పుస్తకాలను గోరంట్ల శాఖా గ్రంథాలయంలో అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని పేర్కొన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వడ్డే వెంకట్, కార్యదర్శి జె. శివప్రసాద్ సహకారంతో గ్రంథాలయానికి చేరిన పుస్తకాలను సోమవారం గ్రంథాలయ అధికారి శ్రీధర్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు అన్నపూర్ణ ఆదినారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ సత్యసాయి జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షుడు, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ గౌరవాధ్యక్షుడు జి.ఎం. సురేష్, మండల విద్యాశాఖ అధికారులు జాన్ రెడ్డప్ప, గోపాల్, విశ్రాంత మండల విద్యాశాఖ అధికారి శ్రీరాములు హాజరయ్యారు. గ్రూప్-1, గ్రూప్-2 సహా వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు తాజా సమాచారం, నూతన పాఠ్యాంశాలతో కూడిన పుస్తకాలు ఎంతో ఉపయోగపడతాయని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ కార్యదర్శి బైసాని శ్రీనివాస్ గుప్తా, కార్యవర్గ సభ్యులు, విశ్రాంత ఉపాధ్యాయులు వెంకటరమణ, రమేష్‌బాబు, ఆర్ఎంపీ బాబయ్య, గ్రంథ పాఠకులు పాల్గొన్నారు.

# తలుపుల మండలంలో వైసీపీకి బిగ్ షాక్..

**- ఎమ్మెల్యే సమక్షంలో టీడీపీలోకి 95 వైసీపీ కుటుంబాలు!**
**- చేరినవారికి టీడీపీ ఎళ్ళవేళల అండగా ఉంటుంది**

**కదిరి, అక్టోబర్12మనంన్యూస్:** కదిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి ప్రజాదరణ రోజురోజుకూ పెరుగుతోందని, కూటమి ప్రభుత్వ పాలనపై విశ్వాసంతో అన్ని వర్గాల ప్రజలు టీడీపీతో కలిసి ముందుకు వస్తున్నారని కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ అన్నారు. కదిరి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తలుపుల మండలానికి చెందిన సుమారు 95 వైసీపీ కుటుంబాలు ఆ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయి. తలుపుల మండల టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో, మండల కన్వీనర్ మేడ శంకర్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సోమవారం పార్టీ కండువాలు కప్పి కొత్తగా చేరిన వారిని సాదరంగా ఆహ్వానించారు.

**ప్రముఖ నాయకుల చేరిక :** ఉడుములకుర్తి పంచాయతీ తాజా మాజీ సర్పంచ్ వేంకటపతి నాయుడు, వైసీపీ జనరల్ సెక్రటరీ విష్ణు వర్ధన్ నాయుడుతో పాటు ఉడుములకుర్తి గ్రామానికి చెందిన వైసీపీ నాయకుల రామచంద్ర, చంద్రమోహన్ నాయుడు, వెంకటయ్య నాయుడు, నారాయణస్వామి, మల్లికార్జున, యమయ్య, వీరభద్ర, ఉతప్ప, అనుదీప్, పూజ నాయుడు తదితరులు టీడీపీలో చేరారు.
అలాగే బండ్లపల్లి పంచాయతీకి చెందిన వైసీపీ నాయకులు నరసింహరెడ్డి దంపతులు,అధిశేష్ రెడ్డి ఆనంద్, నాగరాజు, వెంకటరమణ, గంగులమ్మ, రమణ, రామంజులు, అశోక్, వెంకటనారాయణ, ఓబుళకృష్ణ, వంశీ, బన్నీ, వినోద్, కృష్ణ, అశోక్ తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు.

**టీడీపీ కుటుంబంలో అందరికీ సముచిత స్థానం**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ.. కదిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందని, యువత, మహిళలు, మైనార్టీలు సహా అన్ని వర్గాల ప్రజలు టీడీపీ వైపు అడుగులు వేయడం సంతోషంగా ఉందని అన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ అండగా ఉంటామని, తెలుగుదేశం పార్టీ కుటుంబంలో వారికి సముచిత స్థానం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, సాంబశివ, గంగరాజు, శ్రీశైలం రమణ, బాబ్జాన్, సుదర్శన్ రెడ్డి, ఆంజనేయులు, మౌళిబాబు, రమణ, శ్రీనాథ్, గోపాల్ రెడ్డి, ఉమామహేష్ కుమార్, మునికుమార్,సూరి తదితర టీడీపీ మండల నాయకులు పాల్గొన్నారు.






# పట్టణానికి తాగు నీటి ఎద్దడి లేకుండా చేస్తా

**- ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం**

గుంతకల్లు, అక్టోబర్ 12 మనం న్యూస్ : గుంతకల్ పట్టణానికి తాగు నీటి ఎద్దడి అనేది లేకుండా చేస్తానని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు. సోమవారం సమ్మర్ స్టోరేస్ ట్యాంకులను ఆయన పరిశీలించారు. స్వచ్ఛమైన నీటిని అందించేందుకు ఫిల్టర్ ప్యాడ్స్ మార్చి వేశామన్నారు స్వచ్ఛమైన నీటిని ప్రజలకు అందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. గతంలో వారానికి ఒకసారి మంచినీటి సరఫరా చేసేవారు అయితే ఇప్పుడు మూడు రోజులకోసారి నీటిని సరఫరా చేస్తున్నామని ప్రజలకు శాశ్వతంగా నీటి సమస్య లేకుండా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి గ గుమ్మనూరు నారాయణస్వామి, మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి, మున్సిపల్ ఇంజనీర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్కంఠకు తెర చైర్మన్‌గా బీసీ మహిళ పోటీ పడుతున్న టిడిపి వైసిపి ఆశావాహులు!

**గుంతకల్లు, అక్టోబర్ 12 మనం న్యూస్ :** ఎట్టకేలకు ఉత్కంఠకు తెర పడింది మున్సిపల్ చైర్మన్ టికెట్ బీసీ మహిళకు కేటాయిస్తున్నట్లు వార్తలు రావడంతో ఇప్పటికే టిడిపి వైయస్సార్సీపి పార్టీలో ఆశావాహులు తమ బలబలాలు నిర్మించుకునే పనిలో నిమగ్నమయ్యారు. ముఖ్యంగా టిడిపి నుంచి ఒకటో వార్డు కౌన్సిలర్ ఉడదాల ప్రభాకర్ భార్య గుమ్మనూరు ప్రియా తెర మీదకు వచ్చారు. వాల్మీకి సామాజిక వర్గంలో బలమైన వర్గంగా పట్టణంలో ఇప్పటికే నిరూపించబడింది. దీనికి తోడు కౌన్సిలర్ ప్రభాకర్ ఒకటో వార్డులో ఎన్నో అభివృద్ధి పనులను చేశారు .హెల్త్ సెంటర్ ను ఏర్పాటు చేశారు రోడ్లను డ్రైనేజీలను కూడా ఆయన హయాంలో వేశారు. దాంతోపాటు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కు గుంతకల్ ఎమ్మెల్యే టికెట్ కేటాయించబడడంతో వైఎస్ఆర్సిపి కౌన్సిలర్ గా ఉన్న ఉడదాల ప్రభాకర్ గుమ్మనూరు జయరాం పిలుపు మేరకు వెంటనే టిడిపిలోకి వచ్చేశారు అంటే ఎన్నికలు జరగకుండా ముందే ఆయన టిడిపిలో చేరడం వల్ల సీటును ఆశించడంలో అతిశక్తి లేదేమో. వైయస్సార్సీపీలో మాజీ కౌన్సిలర్ బోయ సుంకప్ప భార్య. మాజీ కౌన్సిలర్ పాటిల్ యుగంధర్ రెడ్డి భార్య కూడా చైర్మన్ రేస్ లో ఉన్నారు. మరికొందరు ఆశావాహులు తెరమీదకి వచ్చే అవకాశాలు రెండు మూడు రోజుల్లో ఉన్నాయి.

# ప్రజాస్వామ్యంలో పారదర్శకత జవాబు దారీతనంకు పెద్దపీట

**-ఆర్టిఐ -సమాచార హక్కు చట్టం అమలు దినోత్సవం**

**కుందుర్పి, అక్టోబర్ 12 మనం న్యూస్ :** ప్రజాస్వామ్యంలో పారదర్శకత మరియు జవాబుదారి తనానికి ఆర్టిఐ చట్టం పెద్దపీట వేసిందని ఆర్టిఐ మండల నాయకులు పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టం ఆర్,టి,ఐ, అక్టోబర్ 12న దేశ వ్యాప్తంగా అమలు పరిచిన దినోత్సవం అని ఆర్,టి,ఐ, కుందుర్పి మండల అధ్యక్షుడు, సోమవారం ఒక ప్రకటనలో యం,జి , శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఈ సమాచార హక్కు చట్టం ,ఆర్ టిఐ యాక్ట్ , 2005 అక్టోబర్ 12, నుండి దేశవ్యాప్తంగా అధికారికంగా అమల్లోకి వచ్చిందని గుర్తు చేశారు. 21 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా జర్నలిస్టులు ఆర్,టి,ఐ,చట్టాన్ని విరివిగా ఉపయోగించి ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తేవాలని ఆయన సీనియర్ జర్నలిస్టులు కోరుతున్నారు. ఆర్ టిఐ ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకుని వేడుకలు ను బుధవారం మండల ఆర్టిఐ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని గౌరవ అధ్యక్షుడు,బికె, గోపాల్, శ్రీనివాసులు , రామదాసు, కోశాధికారి,జి, గోవింద రాజులు,డి, క్రిష్ణ మూర్తి తదితరులు తెలిపారు. ఈకార్యక్రమంను విజయ వంతం చేయాడానికి ప్రతి ఆర్టిఐ కార్యకర్తలు తరలి రావాలని వారు పిలుపునిచ్చారు.

# సామజిక న్యాయం జనసేన పార్టీతోనే సాధ్యం

**- జనసేన పార్టీలో పలువురు చేరిక**

**కదిరి, అక్టోబర్12మనంన్యూస్:**-కదిరి జనసేన పార్టీ కార్యాలయం నందు ఇన్చార్జి భైరవప్రసాద్ సమక్షంలో సోమవారం తనకల్లు, నల్లచెరువు మండలాల కు సంబంధించిన పలువురు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామాలలో చేస్తున్న అభివృద్ధి, తాగునీరు, రోడ్లు,సంక్షేమ పథకాలు చూసి, అలాగే జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి పార్టీలోకి చేరడం జరిగింది.పార్టీలోకి చేరిన వారిలో బాలకృష్ణ,వెంకట్ రెడ్డి, గణేష్,కృష్ణారెడ్డి, మౌలాలి, హరినాథ్ మరియు వారి తరుపున 30 మంది పార్టీలో చేరారు. వారికి ఇంచార్జ్ భైరవ ప్రసాద్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.పార్టీ వారికి అండదండలుగా ఉంటుందని వారు ఈ రోజు నుంచి మా కుటుంబ సభ్యులు అని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయానికి కలిసికట్టుగా కృషి చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో తనకల్లు మండల అధ్యక్షుడు కె.వి రమణ,పట్టణ అధ్యక్షులు చలపతి,జయవర్ధన్, కుటల లక్ష్మణ, రామ్మోహన్, సుబ్బయ్య, పలవర శ్రీనివాసులు, అనిల్ కుమార్,తుమ్మల రవీంద్ర,ఇర్ఫాన్,రామచంద్ర, రాజేంద్ర ప్రసాద్, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల నగారా మోగకముందే.. వేడెక్కిన పల్లె రాజకీయం!




- రిజర్వేషన్లపై ఉత్కంఠ.. టికెట్ల కోసం ఆశావహుల ఆరాటం
- ఎవరి లెక్కలు వారివే.. ఎవరి వ్యూహాలు వారివే!
- సామాజిక సమీకరణాలపై పార్టీల ప్రత్యేక దృష్టి
- అధికార యంత్రాంగం ఎన్నికల బాటలో.. అభ్యర్థుల వేటలో రాజకీయ పార్టీలు

**అమడగూరు.అక్టోబర్ 12. మనంన్యూస్ :** మండలంలోని స్థానిక సమరం ఎప్పుడు మొదలవుతుందోనన్న ఉత్కంఠ రోజురోజుకూ పెరుగుతోంది. ఎన్నికల నగారా ఇంకా మోగకముందే శ్రీ సత్యసాయి జిల్లాలో పల్లె రాజకీయం వేడెక్కుతోంది. గ్రామం నుంచి మండలం.. పట్టణం నుంచి జిల్లా స్థాయి వరకు ఆశావహుల కదలికలు ఊపందుకున్నాయి. ఏ స్థానం ఏ సామాజిక వర్గానికి దక్కుతుందోనన్న ఆసక్తి ఒకవైపు.. తమకు అనుకూలమైన రిజర్వేషన్ వస్తుందా లేదా అన్న ఆందోళన మరోవైపు కనిపిస్తోంది. దీంతో ఆశావహులు ముఖ్య నేతల చుట్టూ ప్రదక్షిణలు చేస్తుండగా.. రాజకీయ పార్టీలు మాత్రం గెలుపు గుర్రాల అన్వేషణలో నిమగ్నమయ్యాయి. గ్రామ పంచాయతీల పాలకవర్గాల గడువు ముగియడంతో ఇప్పటికే ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతోంది. జడ్పీటీసీ, ఎంపీపీ పదవుల గడువు కూడా ముగియడంతో స్థానిక ప్రజాప్రతినిధ్య వ్యవస్థలో ఎన్నికల కోసం ఎదురుచూపులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన ఏర్పాట్లు వేగం పుంజుకుంటుండటంతో రాజకీయ పార్టీల్లోనూ కదలికలు పెరిగాయి. అధికార యంత్రాంగం ఓటర్ల జాబితాలు, పోలింగ్ కేంద్రాలు, మౌలిక సదుపాయాలు తదితర అంశాలపై కసరత్తు చేస్తుండగా.. పార్టీలు మాత్రం అభ్యర్థుల ఎంపిక, బలాబలాల అంచనా, సామాజిక సమీకరణాలపై దృష్టి సారించాయి. ప్రస్తుతం అందరి చూపు రిజర్వేషన్లపైనే ఉంది. జడ్పీటీసీ, ఎంపీటీసీ, ఎంపీపీ, సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలతోపాటు మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్ స్థానాల రిజర్వేషన్లు ఎలా ఉంటాయన్నది ఆశావహుల్లో ఉత్కంఠ రేపుతోంది. ముఖ్యంగా బీసీ రిజర్వేషన్ల అంశంపై తుది స్పష్టత రావాల్సి ఉండటంతో పలువురు తమ రాజకీయ వ్యూహాలను పూర్తిగా ఖరారు చేసుకోలేని పరిస్థితి నెలకొంది. రిజర్వేషన్ మారితే తమ లెక్కలు ఎలా మారతాయోనని ఆశావహులు ఆందోళన చెందుతున్నారు. తమకు అనుకూలమైన స్థానం రిజర్వు అయితే పోటీకి దిగేందుకు ఇప్పటికే పలువురు ముఖ్య నేతలను సంప్రదిస్తున్నట్లు సమాచారం. ఇక అధికార కూటమి స్థానిక ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. గ్రామాల వారీగా బలాబలాలను అంచనా వేస్తూ, బలమైన అభ్యర్థులను గుర్తించే పనిలో నాయకులు నిమగ్నమైనట్లు తెలుస్తోంది. ఇప్పటికే స్థానికంగా పార్టీకి అనుకూలమైన పరిస్థితులను మరింత బలోపేతం చేసుకోవడంతోపాటు, పోటీ ఉన్న ప్రాంతాల్లో ప్రత్యర్థులకు అవకాశం ఇవ్వకుండా వ్యూహాలు రచిస్తున్నట్లు సమాచారం. కూటమిలోని భాగస్వామ్య పార్టీల మధ్య సమన్వయం, స్థానిక సామాజిక సమీకరణాలు, నాయకుల ప్రభావం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటూ అభ్యర్థుల ఎంపికపై కసరత్తు జరుగుతున్నట్లు తెలుస్తోంది. మరోవైపు వైసీపీ కూడా స్థానిక సమరానికి సిద్ధమవుతున్నట్లు ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. జిల్లాలో పార్టీకి బలమున్న కొన్ని పంచాయతీల్లో అధికార కూటమికి చెందిన స్థానిక నాయకులు వైసీపీ ముఖ్య నాయకులను కలిసి ఏకగ్రీవాలకు సహకరించాలని కోరినట్లు రాజకీయ వర్గాల్లో సమాచారం వినిపిస్తోంది. అయితే తమ అధినేత ఆదేశాల మేరకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఎన్నికల బరిలో ఉంటామని, ఏకగ్రీవాలకు పూర్తిగా సహకరించే పరిస్థితి లేదని వైసీపీ నాయకులు స్పష్టం చేసినట్లు సమాచారం. దీంతో ఇప్పటికే బలాబలాలపై చర్చ సాగుతున్న కొన్ని పంచాయతీల్లో పోటీ మరింత ఆసక్తికరంగా మారే అవకాశాలున్నాయని స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నేతలు నియోజకవర్గాల వారీగా స్థానిక పరిస్థితులపై సమీక్షలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. పోటీకి ఆసక్తి చూపుతున్న ఆశావహుల వివరాలను సేకరించడంతోపాటు.. సామాజిక వర్గాల వారీగా ఉన్న బలాబలాలు, గత ఎన్నికల ఫలితాలు, వ్యక్తిగత ప్రభావం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. మరోవైపు వైసీపీ కూడా గ్రామాలు, మండలాల వారీగా పార్టీ పరిస్థితిని అంచనా వేస్తూ స్థానిక నాయకులు, ఆశావహులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం. ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లపై అధికార యంత్రాంగం కూడా దృష్టి సారించింది. ఓటర్ల జాబితాల పరిశీలన, పోలింగ్ కేంద్రాల గుర్తింపు, భవనాల పరిస్థితి, ర్యాంపులు, ఫర్నిచర్, విద్యుత్ సదుపాయాలు తదితర అంశాలను పరిశీలిస్తున్నారు. బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామగ్రి తదితర అంశాలపైనా ముందస్తు ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. దీంతో అధికారులు తమ పని తాము చేసుకుంటుండగా.. రాజకీయ పార్టీలు మాత్రం తమ వ్యూహాలను పదును పెడుతున్నాయి. శ్రీ సత్యసాయి జిల్లాలో 32 మండల పరిషత్‌లు, 32 జడ్పీటీసీ స్థానాలు, 337 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. 467 గ్రామ పంచాయతీల పరిధిలో 4,912 పంచాయతీ వార్డులు ఉండగా.. పట్టణ ప్రాంతాల్లో ఆరు మున్సిపాలిటీల పరిధిలో 254 వార్డులు ఉన్నాయి. ఉమ్మడి జిల్లా విభజన అనంతరం జిల్లాలో జరగనున్న తొలి స్థానిక సంస్థల ఎన్నికలు కావడంతో ఈ ఎన్నికలపై రాజకీయ పార్టీలు ప్రత్యేక దృష్టి సారిస్తున్నాయి. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ శ్రేణులను సమన్వయం చేసేందుకు సమావేశాలు నిర్వహిస్తూ ముందస్తు కసరత్తు చేస్తున్నాయి. ప్రస్తుతం జిల్లాలో ఎక్కడ చూసినా స్థానిక ఎన్నికల గురించే చర్చ సాగుతోంది. సర్పంచ్ పదవి నుంచి జడ్పీటీసీ వరకు.. వార్డు సభ్యుడి నుంచి మున్సిపల్ కౌన్సిలర్ వరకు పోటీ చేయాలని భావిస్తున్న ఆశావహులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారు. అయితే రిజర్వేషన్లు తేలే వరకు ఎవరి లెక్కలు ఎలా మారతాయో చెప్పలేని పరిస్థితి నెలకొంది. ఒకవైపు రిజర్వేషన్లపై ఉత్కంఠ.. మరోవైపు టికెట్ల కోసం ఆశావహుల ఆరాటం.. ఇంకోవైపు పార్టీల వ్యూహ ప్రతివ్యూహాలతో స్థానిక రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. రిజర్వేషన్లపై స్పష్టత.. ఎన్నికల ప్రకటన.. అభ్యర్థుల ఎంపిక.. ఈ మూడు అంశాల చుట్టూనే ప్రస్తుతం స్థానిక రాజకీయాల భవిష్యత్ సమీకరణాలు తిరుగుతున్నాయి. అధికారుల ఎన్నికల కసరత్తు ఒకవైపు.. పార్టీల వ్యూహాలు మరోవైపు.. ఆశావహుల ఉత్కంఠ ఇంకోవైపు ఉండటంతో శ్రీ సత్యసాయి జిల్లాలో ఎన్నికల నగారా మోగకముందే పల్లె రాజకీయం వేడెక్కింది.

# రైతు సేవ కేంద్రాలలో వారోత్సవాలు

- ఉద్యాన పంటల రైతులకు అవగాహన కల్పించడమే లక్ష్యం



**చెన్నేకొత్తపల్లి అక్టోబర్ 12 మనంన్యూస్ :** మండల కేంద్రంలోని రైతు సేవ కేంద్రము మరియు ప్యాదిండి గ్రామం పంచాయితీ నందు ఉన్న రైతు సేవ కేంద్రాలలో సోమవారము గ్లోబల్ హార్టికల్చర్ హబ్ వారోత్సవాలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీ సత్యసాయి జిల్లా ఉద్యాన అధికారి జయకుమార్ బాబు విచ్చేశారు. రైతులు, అధికారులతో సమావేశం నిర్వహించి ఉద్యాన అధికారి జయ కుమార్ బాబు మాట్లాడుతూ... మండల వ్యాప్తంగా ఉన్న ప్రతి రైతు సేవ కేంద్రాలలో ఈనెల 12వ తేదీ నుండి 17వ తేదీ వరకు వారం రోజుల పాటు గ్లోబల్ హార్టికల్చర్ హబ్ వారోత్సవాలు నిర్వహించాలని రైతు సేవా కేంద్రల సిబ్బందికి సూచించారు. రాయలసీమ హార్టికల్చర్ హబ్ ద్వారా రైతులకు జరుగుతున్న లాభాలను వివరిస్తూ రాయలసీమ ప్రాంతంలో ఉద్యానవన పంటలు సాగు చేసి రైతులకు మెరుగైన ఆదాయం పొందాలి. వాతావరణ పరిస్థితులు, నేలల స్వభావం, నీటి లభ్యతకు అనుగుణంగా మామిడి,చీని,బత్తాయి, దానిమ్మ, టమోటా తదితర పంటలు సాగు చేయాలి. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు ముందస్తు ప్రణాళికతో పంటల సంరక్షణ చర్యలు చేపట్టాలి నీటి లబ్ధితకు అనుకూలంగా సాగు పద్ధతులను మార్చుకోవడం, ప్రతి రైతు ఫారం ఫండ్ నిర్మించుకుని పండ్ల తోటలు ఉన్న రైతులు విడ్ మ్యాట్ ఉపయోగించి నీటిని సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని కోరారు. అలాగే రైతులకు ప్రభుత్వ పథకాలు కావలసిన రైతుల యొక్క అప్లికేషన్లు సేకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి కే పల్లి మండల ఎంపీడీవో బాలకృష్ణుడు, వ్యవసాయ అధికారి మురళీకృష్ణ, ఉద్యాన అధికారులు, రైతు సేవ కేంద్రాల సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



# మలకవారిపల్లిలో గ్లోబల్ హార్టికల్చర్ వారోత్సవాలు

**అమడగూరు అక్టోబర్ 12 మనం న్యూస్ :** మండల పరిధిలో తుమ్మల గ్రామపంచాయతీ ఈ నెల 12 నుంచి 17వ తేదీ వరకు గ్లోబల్ హార్టికల్చర్ హబ్ వారోత్సవాలు మలక వారి పల్లి లో రైతుల అవసరాలను గుర్తించి ఉద్యాన రంగ అభివృద్ధికి ప్రణాళికలు -- రైతు సేవా కేంద్రాల్లో నమోదు చేసుకోవాలి రైతులకు ఉద్యాన రంగ అభివృద్ధి ప్రణాళికలు, ప్రభుత్వ పథకాలు మరియు ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన కల్పించే లక్ష్యంతో 2026 అక్టోబర్ 12వ తేదీ నుంచి 17వ తేదీ వరకు గ్లోబల్ హార్టికల్చర్ హబ్ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అక్టోబర్ 2వ తేదీన ప్రారంభించిన "గ్లోబల్ హార్టికల్చర్ హబ్ -- రాయలసీమ రైజింగ్" సమగ్ర ఉద్యాన అభివృద్ధి ప్రాజెక్టు ద్వారా రూ.లక్ష కోట్ల పెట్టుబడులతో ఉద్యాన రంగాన్ని అభివృద్ధి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశ్యం ఉద్యాన పంటల విస్తీర్ణాన్ని పెంచడం, రైతులకు ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన కల్పించడం, ఉత్పాదకతను పెంచడం, రైతుల ఆదాయాన్ని మెరుగుపరచడం. ఇందులో భాగంగా వ్యవసాయ క్షేత్రాల్లో ఫామ్ పాండ్ల నిర్మాణం, కలుపు నియంత్రణ కోసం వీడ్ మ్యాట్ వినియోగం, కొత్త తోటల పెంపకం, ప్యాక్‌హౌస్‌ల ఏర్పాటు వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించనున్నారు. ఈ వారోత్సవాల్లో భాగంగా రైతులు తమకు అవసరమైన ఉద్యాన అభివృద్ధి కార్యక్రమాలు, సాగు సౌకర్యాలు, ఇతర సాంకేతిక సహాయాల వివరాలను సంబంధిత రైతు సేవా కేంద్రాల్లో (=ాఖలు) నమోదు చేసుకోవాలి. రైతుల అవసరాలను గుర్తించి, ఉద్యాన రంగ అభివృద్ధికి తగిన ప్రణాళికలు రూపొందించేందుకు ఈ నమోదు ప్రక్రియ దోహదపడుతుంది. కావున, ఉద్యాన రైతులందరూ ఈ వారోత్సవాలను సద్వినియోగం చేసుకొని, తమకు అవసరమైన వివరాలను రైతు సేవా కేంద్రాల్లో నమోదు చేసుకోవాలన్నారు.

# 27 రోజులుగా ధర్నా...పట్టించుకోని ప్రభుత్వం!

- రూ.10 వేలతో కుటుంబ పోషణ ఎలా? దసరా పండుగ వేళ వీఆర్ఏల కన్నీటి గాథ - మా గోడు వినేదెవరు?,... కనీస వేతనం కోసం అలుపెరుగని పోరు!

**కణేకల్, అక్టోబరు 12 మనంన్యూస్ :** కనీస వేతనం అందక కుటుంబ పోషణ భారంగా మారిందని మండల గ్రామ రెవెన్యూ సహాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన ధర్నా సోమవారానికి 27వ రోజుకు చేరుకుంది. అయినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడంపై వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.ప్రస్తుతం నెలకు అందుతున్న రూ.10 వేల వేతనం నిత్యా వసర సరుకులు కొనుగోలు చేయడానికి, పిల్లల అవసరాలు తీర్చడానికి, కుటుంబాన్ని పోషించ డానికి ఏమాత్రం సరిపోవడం లేదని వాపోయారు. దసరా పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో కుటుంబ సభ్యులకు కొత్త బట్టలు కొనివ్వాలన్నా, ఇంటికి అవసం మైన సరుకులు తీసుకురావాలన్నా ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని కన్నీటిపర్యంత మయ్యారు. రోజురోజుకూ పెరుగుతున్న ధరలతో తక్కువ వేతనంతో కుటుంబాలను నెట్టుకురావడం కష్టంగా మారిందని తెలిపారు. ప్రభుత్వం తమ పరిస్థితిని గుర్తించి కనీస వేతనంగా నెలకు రూ.21 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు వేతనాలు పెంచి ఆదుకుంటే ప్రభుత్వానికి రుణపడి ఉంటామని పేర్కొన్నారు.ఇప్పటికే 27 రోజులుగా ఆందోళన కొనసాగిస్తున్నా సంబంధిత అధికారులు, ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమని అన్నారు. తమ సమస్యలు ఎప్పుడు పరిష్కారమవుతాయో తెలియనిపరిస్థితి నెలకొందనిఆవేదన వ్యక్తంచేశారు.ఇప్పటికైనాప్రభుత్వం స్పందించినెలకు రూ.21 వేలకనీసవేతనం అందించాలని,అలాగే వారి న్యాయమైన డిమాండ్‌లను ప్రభుత్వంస్పందించి నెరవేర్చాలనికోరారు.లేనిపక్షంలో ఆందోళననుమరింతఉధృతం చేసిపెద్దఎత్తునధర్నాలునిర్వహిస్తామని హెచ్చరించారు.

